

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


మంగళవారం | 16 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19


## అభ్యర్థుల్లో క్రాస్ టెన్షన్

ముగిసిన ఎన్నికల ప్రచారం

రేపు తేలనున్న భవితవ్యం

# ఏమవుతుందో ఏమో





**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ ,** మూడవ విడత పంచాయతీ ఎన్నికల పర్వం తుది అంకానికి చేరుకోవడంతో అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. మొదటి, రెండవ విడత ఎన్నికల్లో కొందరు అభ్యర్థులు క్రాస్ ఓటింగ్ వల్ల ఓటమి చెందారనే సమాచారం మేరకు మూడ విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో టెన్షన్ నెలకొంది. బుధవారం పోలింగ్ జరగుతుండటం వెంటనే ఓట్ల లెక్కింపు కానుండడంతో అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో గెలవాలనే లక్ష్యంతో అభ్యర్థులు స్థాయికి మించి ఖర్చు చేస్తున్నారు. వారం రోజుల పాటు ప్రచారం కోసం రోజు కు 500 నుండి 1000 వరకు ఒక్కొక్కరికి ఇవ్వడంతో పాటు మందు , విందు లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇంత చేసినా ఓటరు తీర్పు ఎలా ఉంటుందోనని టెన్షన్ పడుతున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటరు ఎవరికి ఓటు వేస్తారోనని ఓటరు తీర్పు ఎలా మిగతా 2లో..

## పల్లా రాజేశ్వర్ రెడ్డి వల్లనే కేసీఆర్ కుటుంబం చిన్నాభిన్నం

రాజయ్యను జీరో చేయాలని చూస్తుండు

వాళ్ల మాటలు నియోజకవర్గ ప్రజలు పట్టించుకోలేదు

అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారు

నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం

మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

8లో




## దేవాలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

వనదేవతలకు మొక్కులు

అభివృద్ధి పనుల పరిశీలన

రాష్ట్ర మంత్రి సీతక్క



తాడ్వాయి డిసెంబర్ 15మేజర్ న్యూస్ సూర్య : అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి మిగతా 2లో..

## గ్రేటర్ వరంగల్ నగరాన్ని బిచ్చగాళ్ల రహిత నగరంగా తీర్చిదిద్దాలి

మేయర్ గుండు సుధారాణి



8లో



## కాళేశ్వర క్షేత్రంలో పీఠాధిపతుల పుణ్యస్నానాలు

సుమారు 600 మంది సాధువులు పుణ్యస్నానాలు

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి మడోల్కర్



2లో..

73 మంది పిఓ, ఓపిఓలకు

## షోకాజ్ నోటీసులు జారీ

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



8లో..



## దేవాలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



మొదటి పేజీ తరువాయి..

పనులను సోమవారం మంత్రి దనసరి సీతక్క పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 28 నుంచి జరిగే మహా జాతరకు కోటి నర భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దేవా లయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణం లోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, ఆదేశించారు. ఆమె వెంట భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,పూజారులు, మేడారం నూతన సర్పంచ్ పీరీల భారతి వెంకన్న, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ నగరాన్ని బిచ్చగాళ్ల రహిత నగరంగా తీర్చిదిద్దాలి




మేయర్ గుండు సుధారాణి

వరంగల్ టౌన్, డిసెంబర్ 15 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ నగరంలో బిచ్చగాళ్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు నగరవ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించి గుర్తించిన వారిని స్మైల్ కేంద్రంలో చేర్పించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం భీమారంలో జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ సొసైటీ ఎన్జీఓ ద్వారా నిర్వహిస్తున్న స్మైల్ కేంద్రాన్ని మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న వసతులు, భోజనం, వైద్య సేవలు, పునరావాస చర్యలను మేయర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.నగరంలో బిచ్చగాళ్లు, బాల కార్మికులు, వృద్ధులు తదితరులను గుర్తించి వారిని కనీసం మూడు నెలల పాటు స్మైల్ హోమ్లో ఉంచి, ఆ తరువాత వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం, వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం ద్వారా సమాజంలో గౌరవప్రదమైన జీవితం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా అమలయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నగరాన్ని సామాజిక బాధ్యతతో కూడిన, మానవీయ నగరంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఉప కమిషనర్ సమ్మయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, మెప్మా టిఎంసీ రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమవుతుందో ఏమో...!

మొదటి పేజీ తరువాయి..

ఉంటుందో నన్న తీవ్ర ఉత్కంఠ వారిలో నెలకొంది. ఎవరిని ఆదరిస్తారని , ఎవరిని తిరస్కరిస్తారో తెలియక అభ్యర్థుల కుటుంబీకులు తలలు పట్టుకుంటున్నారు. ఎవరి వద్దకు వెళ్లిన నీకే నా ఓటు అంటూ చెప్పడంతో ఓ వైపు దీమాగా ఉన్నా మరో వైపు ఓటు వేయకపోతే పరిస్థితి ఏమిటోనన్న భయం వెంటాడుతుంది.

## టెన్షన్... టెన్షన్...

పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యంగా ఓటర్లు నాడి అంతు చిక్కడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఓటు అడిగేందుకు ఇంటికి వస్తున్న అభ్యర్థులను నిరాశ పర్చడం లేదు. మా ఓటు మీకే అంటూ హామీ ఇస్తూ ఉత్సాహ పరుస్తున్నారు. మీకే కాకుండా ఎవరికిస్తాం అంటూ నమ్మకంగా చెబుతున్నారు. ఏ అభ్యర్థి ప్రచారానికి వెళ్లినా ఓటర్ల నుంచి ఇదే సమా ధానం వస్తోంది. దీంతో అభ్యర్థులు లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఓట్లు చేజా రకుండా చూసుకునే పనిలో అభ్యర్థులు, అనుచర గణం ఉంటున్నారు. అభ్యర్థులు ప్రత్యక్షంగా ఓట్లు అడగడమే కాకుండా ఓటర్లు ఎవరి మాట వింటారు ఎవరి ప్రభావంలో ఉంటారు అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకుంటూ మధ్యవర్తల ద్వారా ఓటు వేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాల సభ్యులను వేరు వేరుగా కలిసి వారికి కావాల్సిన హామీలు గుప్పించడంతో పాటు ప్యా కేజీలు సైతం ముట్టజెప్పినట్లు సమాచారం. అయితే ఒక్క ఓటే గెలుపు ఓటములను నిర్ణయించే స్థితి ఉండటంతో ఏ చిన్న అవకాశాన్ని వదులు కోవద్దన్న భావన అభ్యర్థుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. యువత, మహిళల ఓటు కీలకమని గుర్తించిన అభ్యర్థులు వారిని ఆకట్టుకునే ప్రయత్నాలు కొనసాగి స్తున్నారు. ఈ హామీల మధ్య ఓటరు తీర్పు మాత్రం బ్యాలెట్ బాక్సు వద్ద బయటపడనుం ది. చివరి క్షణం వరకు ఎవరికి ఓటు పడుతుందో తెలియని పరిస్థితి కొన సాగుతుడటమే గ్రామీణ రాజకీయాల్లో ఓటరు స్వతంత్రతకు నిదర్శనంగా కనిపిస్తోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపు కన్నా ఓటరు మనసు గెలవడం ఎంత కష్టమో అభ్యర్థులకు స్పష్టంగా అర్థమవుతుంది.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి మడోల్కర్

హనుమకొండ, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఇటీవలే విడుదలైన మోగ్లీ చిత్రం హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి మడోల్కర్ చిత్రం యూనిట్ సభ్యులు సోమవారం సందర్శించి శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్లు చిత్రం పెద్ద హిట్ కావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి , మోతుకూరి మయూరి, రామేశ్వరరావు గౌండ్ల, స్రవంతి, అనంతుల శ్రీనివాస్, క్రాంతి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వర క్షేత్రంలో పీఠాధిపతుల పుణ్యస్నానాలు

## సుమారు 600 మంది సాధువులు పుణ్యస్నానాలు

కాళేశ్వరం డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: ఉత్తర భారతదేశానికి చెందిన అయోధ్య, కాశీ, ప్రయాగ్రాజ్ , చిత్రకూట్, బృందావన్ తో పాటు వివిధ ఆశ్రమాలకు చెందిన పీఠాధిపతులు , సాధువులు సోమవారం కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. పరమ పూజ్య మలక్ పీతాదీశ్వర్ శ్రీ జగద్ గురుదావరాచార్య స్వామి రాజేంద్ర దాస్ జి మహారాజ్ సుమారు 600 మంది సాధువులతో గోదావరి నది పరిక్రమంలో భాగంగా కాలేశ్వరం క్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం చేరుకోగా ఆలయ అర్చకులు పీఠాధిపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వారికి మహా ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామీజీ కాళేశ్వరక్షేత్ర విశిష్టత సరస్వతి పురస్కారాలు గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, భక్తులు కాళేశ్వరం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



కాటారం డిఎస్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.





# ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారుల పాత్ర కీలకం

**3వ విడత ఎన్నికలు విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారుల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్ లతో కలిసి పంచాయతీ ఎన్నికలు -25, మూడవ విడత ఎన్నికల జరిగే (6) డోర్నకల్, కురవి, సిరోలు, మరిపెడ, కొత్తగూడ, గంగారం మండలాల జోనల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి, రెండవ విడతలలో అందరూ సమన్వయంతో కలిసి పని చేసి విజయవంతం చేయడం జరిగిందన్నారు. మూడవ విడత అదేవిధంగా కమిషన్ సూచించిన ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,






యంత్రాంగం ప్రోటోకాల్ ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, అందరూ వారికి సూచించిన ప్రకారం జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఆరు మండలాలకు (13) మంది జోనల్ అధికారులను నియమించడం జరిగిందని, వారు అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, మండల ప్రత్యేక అధికారులు,రిటర్నింగ్ అధికారులు,రూట్ అధికారులు,ఎంపీడీఓ,ఎన్నికల సిబ్బంది తో సమన్వయంతో పనిచేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్ల లో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా ముందస్తుగా సరి చూసుకోవాలిని, బ్యాలెట్, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ లలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి, త్రాగునీరు, టెంట్స్ చైర్స్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ కుమార్, జోనల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు,ఈ సమావేశంలో (13) మంది జోనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ లో మాక్ పోలింగ్

**ఓటు హక్కుపై విద్యార్థుల అవగాహన ర్యాలీ**


కాటారం డిసెంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంతో పాటు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గారెపెల్లి ఆదర్శ హై స్కూల్ లో సోమవారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే అభ్యర్థులు, పోలింగ్ అధికారులు, సిబ్బంది పాత్రలు పోషిస్తూ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, ఓటర్ల గుర్తింపు ప్రక్రియ, ఓటింగ్ గదులు వంటి అంశాలను ప్రదర్శించి ఓటింగ్ విధానాన్ని సులభంగా అర్థమయ్యేలా వివరించారు. మాక్ పోలింగ్కు ముందుగా విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామ పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న 17న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత ముఖ్యమో, ఎన్నికల ప్రక్రియ ఎలా జరుగుతుందో



స్పష్టంగా అవగాహన పొందుతారని అన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

**గుమ్మళ్ళపల్లి సర్పంచ్ అభ్యర్థి కొండేటి బాలయ్య**

**మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి గెలిపించండి**

**గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తా**



కాటారం, డిసెంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: గుమ్మళ్ళపల్లి గ్రామ అభివృద్ధి కోసం తన సాయి శక్తుల కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కొండేటి బాలయ్య హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన పనుల కోసం నిధులు తెచ్చి పనిచేస్తానని అభివృద్ధి పనులు నిర్వహి స్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ ఓ సి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందేలా చేస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే మీ ముందుకు వచ్చానని, రాజకీయలకు కుల,మతలకు అతీతంగా ప్రజా సేవ చేస్తానని, ఒక్కసారి సర్పంచిగా అధికారం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికలలో తనను బలపరిచి తమకు ఓటు వేయాలని అందుకోసం పార్టీ నాయకులు , కార్యకర్తలు , బంధుమిత్రు లు, శ్రేయోభిలాషులు తన గెలుపు కోసం కృషి చేయాలని కొండేటి బాలయ్య కోరారు.

## చిట్యాల సర్పంచ్ గా తౌటం లక్ష్మి విజయం

**ఉపసర్పంచ్ గా బుర్ర వెంకటేష్ గౌడ్**

**కాంగ్రెస్16, బీఆర్ఎస్ 9 బిజెపి ఒక స్థానాల్లో విజయం**



చిట్యాల, డిసెంబర్ 15 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని చిట్యాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తౌటం లక్ష్మి విజయం సాధించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ జరిగిగా చివరికి బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మి సుమారు 600 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. టిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లక్ష్మికి బిజెపి మద్దతు ఇచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికలలో 12 మంది వార్డు సభ్యులు కలసి బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన ఏడుగురు వార్డు సభ్యులు బిజెపి అభ్యర్థికి మద్దతు ప్రకటిం చారు. పదో వార్డు సభ్యునిగా ఎన్నికైన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఉప సర్పంచ్ గా ఎంపిక య్యారు. దీంతో మండల కేంద్రంలో బీఆర్ఎస్ బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన తౌటం లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం కృషి చేస్తామని అన్నారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన మండల కేంద్రం లో ని ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మండలంలో ఐదు ఏకగ్రీవంగా జరిగిన సర్పంచ్ లతో పాటు ఆదివారం జరిగిన ఎన్నికల్లో 11 స్థానాలతో పాటు కాంగ్రెస్ 16 స్థానాల్లో విజయం సాధించగా బీఆర్ఎస్ 9 స్థానాల్లో, బిజెపి 1 స్థానంలో విజయం సాధించారు.



## మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి



హనుమకొండ, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 17న జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ ల సమక్షంలో నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల వారీగా ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లాలో మూడవ విడతలో గల 68 గ్రామ పంచాయతీల సర్పంచ్, 634 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 626 ప్రిసైడింగ్ అధికారులు, ఓ. పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. కార్యక్రమంలో డిఆర్.డి.ఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జెడ్పి సీఈఓ రవి, తదితరులు పాల్గొన్నారు.

## 17 వ తేదీన మూడవ విడత పోలింగ్

### సమన్వయము తో నిర్వహించండి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలని.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో చేయాలిసిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ, ఆర్డివో లు, డి ఆర్డీ వో, డి, ఎస్ డి ఓ, ఆర్టీఓ, మండల స్పెషల్ అధికారులు, డీల్పి ఓ, కలెక్టరేట్ ఏవో, సూపరింటెండెంట్ లు, ఈడిఏం, తహసీల్దార్ లతో సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి సరిగ్గా జరగాలన్నారు.పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహరం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు.కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడా సిబ్బంది ని పెట్టుకోవాలన్నారు.పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేయాలన్నారు.పోలింగ్, కౌంటింగ్ కి సంబందించినరిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్ లకు తగ్గట్టుగా టి పోల్ లో సబ్మిట్ చేయాలని తెలిపారు. నోడల్ అధికారులు, ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్ లు, ఆర్వో లు, పి ఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్సర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

### ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





కన్నాయిగూడెం/వెంకటాపురం/వాజేడు /డిసెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య): 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. సోమ వారం వెంకటాపురం, వాజేడు, ఎంపీడీవో కార్యాలయాల్లో, కన్నాయి గూడెం రైతు వేదికలో వేరు వేరుగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు. అధికారుల ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని , అధికారులు విధులకు గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తయిన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా సీల్ వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ద్వారా మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాల కు చేరుకుని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు.ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామాభివృద్ధి కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాజేడు మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీవోలు, ఎంపీఓలు, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మూడో విడత ఎన్నికల ర్యాండనైజేషన్ పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 15 మేజర్ న్యూస్: మూడవ విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు విధులు కేటాయించిన సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాటారం,మల్హార్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో 3వ విడత జరుగనున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 17న ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిలకు సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ర్యాన్డమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు.. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియలో మిన హాయింపు కల్పించామని తెలిపారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని కేటాయించినట్లు ఆయన స్పష్టంచేశార. 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 15 మేజర్ న్యూస్: 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి 3వ విడత గ్రామ పంచాయతి ఎన్నికలు జరుగనున్న కాటారం, మల్హార్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల రెవెన్యూ, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ విడత నిర్వహణలో భాగంగా 16న పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 17న పోలింగ్, 2 గంటల తదుపరి ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. మొదటి, రెండవ విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారని భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదే స్ఫూర్తితో 3వ విడత జరుగనున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బంది 16వ తేది ఉదయం 10 గంటల వరకు మెటీరియల్ పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.పోలింగ్ మెటీరియల్ తీసుకున్న అనంతరం పరిశీలన కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17న జరుగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 17న ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వయోవృద్ధులు, దివ్యాన్గుల సౌలభ్యతకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మండల పర్యవేక్షణ అధికారులు పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఓటర్లు అధికంగా పోలింగ్ కేంద్రాలకు అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు.క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైని డిప్యూటీ కలెక్టట్ నవీన్ రెడ్డి,డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ బాలకృష్ణ, నాలుగు మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పారదర్శకంగా మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, డిసెంబర్ 15 ,మేజర్ న్యూస్ సూర్య: జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో పారదర్శకంగా, మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి సమన్వయ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జె.ఈ.ఈ, (మెయిన్స్) 2026లో ఎన్.టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించనున్న జాతీయ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్షల సంస్కరణపై ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదికకు అనుగుణంగా, ఎన్.టి.ఏ ద్వారా పరీక్షలను పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షపాతంగా మరియు సురక్షితంగా నిర్వహించడానికి రాష్ట్ర, జిల్లా అధికారులతో సంస్థాగత అనుసంధానాన్ని ఏర్పాటు చేయాలని నిర్దేశించినందున, జనవరి 2026లో మొదటి సెషన్ జనవరి 21 నుండి 30 వరకు, రెండవ సెషన్ ఏప్రిల్ 2 నుండి 9 వరకు నిర్వహించే జె. ఈ. ఈ. (మెయిన్) 2026 పరీక్షల కోసం హనుమకొండ (జిల్లా)లోని 4 పరీక్షా కేంద్రాల ఆడిట్ నిర్వహణకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నివేదికను సమర్పించలన్నారు. కమిటీ సభ్యులు పోలీసు శాఖ డి.సి.పి రవి, ఏసిపి నర్సింహారావు, ఎన్.టి.ఏచే నామినేట్ చేయబడిన జిల్లా నోడల్ అధికారి జవహర్ నవోదయ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ కె. శ్రీమతి, జిల్లా విద్యాశాఖ



అధికారి ఎల్.వి.గిరిరాజ్ గౌడ్, ఈడిఎమ్ శ్రీదర్, కలెక్టరేట్ పాలన అధికారి గౌరీశంకర్లు సమన్వయంతో జిల్లాకు సంబంధించి ఎన్.టి.ఏ అందించిన జాబితా ప్రకారం పరీక్షా కేంద్రాలను సందర్శించి సమగ్ర, భౌతిక అడిట్ నిర్వహించాలన్నారు. ఆడిట్ పూర్తయిన అనంతరం ఫీడ్ బ్యాక్ ఫారమ్ సమర్పించాలన్నారు. జిల్లాకు సంబంధించి ఆన్లైన్లో వరంగల్ జిల్లా కేంద్రంగా పరీక్షా కేంద్రాలు హనుమకొండ జిల్లాలో ఉండటం వంటి పలు సాంకేతిక అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిని నివృత్తి చేయాలన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### వివిధ విభాగాలకు చెందిన 117 ఫిర్యాదుల స్వీకరణ

### ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్

వరంగల్ టౌన్, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్)కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ , డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్



రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్ ,టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీలను పొందడానికి ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 15, మేజర్ న్యూస్: జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధనధాన్య యోజన పథకం ద్వారా వ్యవసాయ పశుసంవర్ధక, పట్టు, ఉద్యాన, మత్స్య శాఖ ఇతర వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాల ద్వారా లభించే రాయితీలను పొందడానికి ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరని జిల్లాలోని అందరూ రైతులు తప్పనిసరిగా వారి పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కాని దగ్గర్లోని మీసేవ కేంద్రాలలో కాని సంప్రదిం చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.అగ్రి స్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చని, పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరన్నారు.రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుతుందని అన్నారు. బీమా, సబ్సిడీలు, రుణాలు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయన్నారు.ఒకే ఐడీతో లబ్ది నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుందని, భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభమన్నారు.స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయని తెలిపారు. నఆధార్ కార్డు నంబర్, భూమి పాస్ బుక్ వివరాలు,ఆధార్ కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్ తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) కు అవసరమైన పత్రాలు అవసరమన్నారు. ఇప్పుడు మీదగ్గర లోని మీ-సేవ కేంద్రాల్లో కేవలం రూ. 15/- మాత్రమే చెల్లించి నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగేరైతు వేదికలోని వ్యవసాయ విస్తరణాధికారి ద్వారా ఉచితంగా రైతు రిజిస్ట్రేషన్ ఫార్మర్ ఐ.డి నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 15 (మేజర్ న్యూస్): జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడవ విడతలో ఎన్నికలు జరుగనున్న కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి. ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

# మూడవ విడత ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

చెన్నారావుపేట డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి చేపడుతున్న పోలింగ్ ఏర్పాట్లను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం వివరంగా పరిశీలించారు. నాలుగు మండలాల్లో జరగనున్న పోలింగ్కు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బ్యాక్స్ లకు సీల్, లాజిస్టిక్స్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది కేటాయింపు, భద్రతా చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ,పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి స్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం కూడా చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, సీలింగ్ మెటీరియల్, రవాణా ఏర్పాట్లు, సిబ్బంది క పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రాంరెడ్డి, ఆర్డిఓ ఉమారాణి, సుమా, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిబిసిడివో పుష్పలత, డి ఎస్ సి డి వో భాగ్యలక్ష్మి, సంబంధిత మండలాల తహసీల్దార్లు ఎంపిడిఓ శివానంద్ అధికారులు పాల్గొన్నారు.







# మద్యం దుకాణాలు మూసివేత

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహిస్తున్న మండలాలలో మద్యం దుకాణాలపై తాత్కాలికంగా మూసివేత ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్, టీఎస్ ఎక్సైజ్ చట్టం–1968 నిబంధనల ప్రకారం, ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ సమయాలలో గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా సంబంధిత మండలాల్లోని అ4, 2ఆ బార్లు, రెస్టారెంట్లు, మరియు కల్లు షాపులను క్రింది విధంగా మూసివేయాలని ఆదేశాలు జారీ అయినట్లు పేర్కొన్నారు. మూడో విడత దేవరుప్పుల పాలకుర్తి, కొడకండ్ల మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా అధికారులు మద్యం దుకాణాలను మూసివేశారు. ప్రజా శాంతి భద్రత కోసం ప్రతి ఒక్కరూ ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని వారు కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు, ఎక్సైజ్ శాఖలు కఠినంగా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. చట్ట ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.












## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట, నెక్కొండ, చెన్నరావుపేట, ఖానాపూర్ మండలాల ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి చేపడుతున్న పోలింగ్ ఏర్పాట్లను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం వివరంగా పరిశీలించారు. నాలుగు మండలాల్లో జరగనున్న పోలింగ్కు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బ్యాక్స్ లకు సీల్, లాజిస్టిక్స్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది కేటాయింపు, భద్రతా చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ,పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి స్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం కూడా చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, సీలింగ్ మెటీరియల్, రవాణా ఏర్పాట్లు, సిబ్బంది క పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్శనలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రాంరెడ్డి, ఆర్డిఓ ఉమారాణి, సుమా, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిబిసిడివో పుష్పలత, డి ఎస్ సి డి వో భాగ్యలక్ష్మి, సంబంధిత మండలాల తహసీల్దార్లు ఎంపిడిఓలు అధికారులు పాల్గొన్నారు.

# వంచనగిరి పులిబిడ్డ గీరిగిస్తే గురి తప్పదు

### రానున్న ఎన్నికల్లోనూ ఇదే రిపీట్ అవుతుంది

### మాజీ ఎమ్మెల్సీ - కొండా మురళి

### అభిమానుల సమక్షంలో మీసం మెలేసిన కొండా





గీసుగొండ డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): వంచనగిరి పులిబిడ్డ గిరిగీస్తే గురి తప్పదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మీసం మెలేస్తూ తెలిపారు.గీసుగొండలో కొండా వర్గం నుండి సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించిన సర్పంచ్ లను,వార్డు సభ్యులను కోటగండి మైసమ్మ ఆలయం వద్ద ఆయన సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో తమ మద్దతు దారులు సత్తా చాటారని,రానున్న ఎంపిటీసీ, ఎంపిపీ జడ్పిటిసి లోను ఇదే రిపీట్ అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీసుగొండ, రాంపురం,సర్పంచ్ లు వీరగొని రాజ్ కుమార్,రడం భరత్, జిల్లా నాయకులు అల్లం బాల కిషోర్ రెడ్డి,నవీన్ రాజ్,కోల కుమార స్వామి,చిన్ని,దౌడు బాబు,పసుల యుగంధర్,పాకనాటి మధు,కొండా రాధ,కోట రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ సరిత గట్టయ్య

మహాదేవపూర్. డిసెంబర్ 15.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ టి ఆర్ ఎస్ నాయకుడు తలారి సరిత గట్టయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐటీమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు టీపీసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిళ్ళ శ్రీను బాబుఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు పిఏసిసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతయ్య ల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ సమక్షంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు తలారి సరిత-గట్టయ్య, ఏకగ్రీవంగా గెలిచిన ఐదవ వార్డు సభ్యులు తలారి సమ్మయ్య, ఆరవ వార్డు





అభ్యర్థి గోగుల రాజేశ్వరి-రాజు లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా తలారి గట్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చల్ల సమ్మిరెడ్డి గెలుపుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య. కుదురుపల్లి మాజీ ఉపసర్పంచ్ గోగుల లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ దొడ్ల అశోక్, మాజీ వార్డ్ మెంబర్ గోగుల పర్వతాలు, గోగుల మదన్ మోహన్, చల్ల మహేందర్, కేశవ రెడ్డి అమురాజ్ సాగర్, ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు, మారబోయిన రాజయ్య, గుర్రాల నాగరాజు, సల్లాం రాజు, అమురాజ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులో అభివృద్ధి పనులను పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఇంజనీరింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, స్మార్ట్ సిటీ

### అభివృద్ధి పనుల పై సమీక్ష

వరంగల్ టౌన్, డిసెంబర్ 15 ,మేజర్ న్యూస్ సూర్య: నిర్దేశిత గడువులో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం లో అధికారులతో ఇంజనీరింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ అసంపూర్తి గా ఉన్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం తో పాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగం గా ఉన్న బయో మైనింగ్, స్వీపింగ్ మిషన్ ల నిర్వహణ తదితర పనులను పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. సమావేశం లో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ లు మహేందర్, రవి కుమార్, సంతోష్ బాబు, మాధవి లత ఏఈ లు నరేష్, సంతోష్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.





## కోటగుళ్ళు గోమాతలకు

# దాన బస్తాల వితరణ

గణపురం రూరల్ డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు బోనాల ఉమాదేవి రాజమౌళి దంపతుల కుమారుడు ప్రబోధన్ అనులేఖ నూతన దంపతులు సోమవారం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది

## అధికార కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### మాదారం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్

### అభ్యర్థి హామీల వర్షం బెల్లంకొండ లక్ష్మి కిష్టయ్య



మహాముత్తారం డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య,): అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తో నే అభివృద్ధి సాధ్యం మనిమాదారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బెల్లంకొండ లక్ష్మి కిష్టయ్య అన్నారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ తమను సర్పంచ్గా గెలిపిస్తే ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారం తో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రజలకు స్పష్టమైన హామీలతో కూడిన అభివృద్ధి ప్రణాళికను ఆమె వెల్లడించారు.గెలుపొందిన వెంటనే రైతుల హక్కుల రక్షణకు తొలి ప్రాధాన్యం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భాగంగా రైతులకు అన్యాయం జరగకుండా చూస్తానని తెలిపారు.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతోఅర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వితంతు మహిళలకు పెన్షన్లు వికలాంగులకు పెన్షన్లు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో త్వరితగతిన గ్రామ అభివృద్ధి పనులను పూర్తి చేసి యువతకు జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తానన్నారు.గ్రామ అవసరాలకు అనుగుణంగా గ్రామాన్ని రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతానని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బలమైన అండ తో మాదారం గ్రామాన్ని ఆదర్శగ్రామం గా తీర్చిదిద్దుతానని బెల్లంకొండ లక్ష్మి కిష్టయ్య అన్నారు

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు




స్టేషన్ ఘనపూర్,డిసెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య): అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లోని అమరజీవి విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఐవిఎఫ్ వాసవిక్లబ్ వనిత ప్లాటినం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, కళావతి, జిల్లా రాములు, సరాబు ఆంజనేయులు, యాద శ్రీనివాస్, నూక సందీప్, రేవూరి శ్రీనివాస్, నాగబండి వెంకట్రాంనర్సయ్య, పాలకుర్తి శ్రీనివాస్, కౌడ ఉమారాణి, తాటిపల్లి లావణ్య, గందె ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డి వల్లనే కేసీఆర్ కుటుంబం చిన్నాభిన్నం



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య): తన కుటుంబం తనపై విమర్శలు చేస్తూ తీవ్ర పదజాలంతో దూషించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల ఉన్న నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు ఓటేసి మెజారిటీ సర్పంచ్ లను గెలిపించారాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేస్తున్న అభివృద్ధి పట్ల నియోజకవర్గ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని దానికి తోడు మా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ కృషి చేశారని, నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఏడు మండలాలలో రెండు విడతలుగా పంచాయతీ ఎన్నికలు జరిగినాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రస్తుతం 143 గ్రామ పంచాయతీలు ఉన్నాయని అన్నారు. 143 గ్రామపంచాయతీలలో ప్రజలు ఆశీర్వదించి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపారని తెలిపారు. అందులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 94 మంది సర్పంచ్ లు ఎన్నికయ్యారని, ఇంకో ఆరుగురు ఇప్పటికే కాంగ్రెస్ రెబెల్స్ గా ఉన్నారని తెలిపారు. వాళ్ళు కూడా మాట్లాడుతున్నారు బిజెపి 1, ఇండిపెండెన్స్ 3, బిఆర్ఎస్ 39 స్థానాల్లో గెలిపోందారని తెలిపారు. 94 గ్రామపంచాయతీలు ఆరుగురు రెబల్స్ కూడా వచ్చే అవకాశం ఉందని మొత్తం 100 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లేదా కాంగ్రెస్ పార్టీ రెబెల్స్ గెలవడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా పెద్ద పెద్ద గ్రామాలు అన్ని కాంగ్రెస్ పార్టీకే వచ్చాయని ధర్మసాగర్, పెద్ద పెండ్యాల, వేలేరు, మల్కాపూర్, పల్లగుట్ట, తాటికొండ వంటి గ్రామాలన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి వచ్చాయని కొన్ని చిన్న చిన్న గ్రామపంచాయతీలు 500 ఓట్లకు తక్కువ ఉన్న గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ గెలిచిందని అన్నారు. మొత్తంగా భారీ మెజారిటీ కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపుతో మా బాధ్యత మరింత పెరిగిందని, బాధ్యత పెరిగింది కాబట్టి ఇంకా జాగ్రత్తగా పని చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కొరకు మరింత పట్టుదలతో పని చేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో విపరీతమైన ధోరణిలో ఒకవైపు రాజయ్య, మరొకవైపు పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామాల్లో ప్రచారం చేస్తూ చాలా దిగజారి మాట్లాడారని అన్నారు. వ్యక్తిగతమైన దూషణలు, వ్యక్తిగతమైన ఆరోపణలు చేశారని అయినా టిఆర్ఎస్ చాలా గ్రామాలలోవారి ఉనికే లేదని కనీసం వాళ్ళు పోటీలలో కూడా లేరని అన్నారు. రాజయ్య గాని, పల్లా రాజేశ్వర్ రెడ్డి గాని విపరీతమైన ధోరణిని అవలంబించినా రాజకీయ పరిపక్వత కలిగిన నియోజకవర్గప్రజలు వారిని పట్టించుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నమ్మకంతో ఓటేసి మెజార్టీ సర్పంచులను గెలిపించారని చెప్పారు. కొన్ని కొరివి దయ్యాల వల్ల పార్టీ భ్రష్టపడుతున్నదని, కేసీఆర్ బయటకు రాలేకపోతున్నాడని మంత్రులపైన తీవ్రమైన పదజాలంతో సాక్షాలతో సహా కవిత విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆ కొరివి దయ్యాలలో పెద్ద కొరివి దయ్యం పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబంలో చేరి ఆ కుటుంబాన్ని అంతా చిన్నాభిన్నం చేసాడని అందుకే కవిత దూరమైపోయింది, కేటీఆర్, హరీష్ రావు మధ్య కూడా కొంత గ్యాప్ వచ్చిందని వీటన్నిటికీ కారణం పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు. అలాంటి వాడు ఇక్కడికి వచ్చి సుద్ద పూసలాగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాజయ్య కంటే ఎక్కువ గ్రామాలలో రాజేశ్వర్ రెడ్డి ఎక్కువ ప్రచారం చేశాడని తెలిసిందని ఎందుకంటే రాజయ్య గ్రామాలలో తిరిగితే ఓట్లు రావని పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం చేశాడని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీలో రాజయ్యను జీరో చేయాలని చూస్తున్నాడని అన్నారు. రాజయ్య ఇప్పటికైనా కళ్ళు తెరిచి తనను తిట్టడం కాకుండా నీ పార్టీలో, నీపై ఎం జరుగుతుందో తెలుసుకోవాలని సూచించారు. గ్రామాలలో సమస్యలు ఏమున్నాయి, ఆ సమస్య ఎట్లా పరిష్కరించాలని మేం ఆలోచిస్తుంటే బిఆర్ఎస్ వాళ్ళు మాత్రం పొద్దునలేచి కడియం శ్రీహరిని ఎట్లా తిట్టాలి కడియం శ్రీహరిపైన ఎం ఆరోపణలు చేయాలనే దానికే వాళ్ళ సమయాన్ని వెచ్చిస్తున్నారని విమర్శించారు. తనపై విమర్శలు చేయడం ద్వారా వాళ్లకు ఎలాంటి ఫలితం రాదని రాజకీయంగా ఇప్పుడు ఎక్కడున్నారో శాశ్వతంగా అక్కడే ఉంటారని అన్నారు. మరొకసారి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ఇంత మంచి ఫలితాలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బ్రహ్మాండమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారంటే ఇది ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పైన ఉన్న విశ్వాసం అని చెప్పడంలో తనకు ఎలాంటి సందేహం లేదని అన్నారు. ప్రజల యొక్క నమ్మకాన్ని, ప్రజల యొక్క విశ్వాసాన్ని కాపాడుకునే విధంగా నూతనంగా గెలిచిన సర్పంచులు అందరితో కలిసి ఈ నియోజకవర్గాన్ని, గ్రామాలను మరింత అభివృద్ధి చేసే దిశగా తమ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన మా సర్పంచ్ లను అందరిని కూడా ఈ నెల 18వ తేదీన నీడిగొండ సత్యసాయి కన్వెన్షన్ లో సన్మానించుకొని గౌరవించుకుంటామని, వాళ్లకు మార్గ నిర్దేశం కూడా చేయడం జరుగుతుందని తెలియయజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు,మార్కెట్ ఛైర్పెర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్, నాయకులు బెలిదె వెంకన్న,బూర్ల శంకర్, తోట వెంకన్న, చింత ఎల్లయ్య,కొలిపాక సతీష్, సింగపురం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 73 మంది పిఓ, ఓపిఓలకు షోకాజ్ నోటీసులు జారీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 15 మేజర్ న్యూస్: 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.2వ దశ జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన 73 మంది పిఓ, ఓపిఓలకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్నికల విధులకు హాజరు కాకపోవడం తీవ్రంగా పరిగణించబడుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోలింగ్ సమయంలో విధులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఎందుకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 17న జరుగనున్న 3వ దశ ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి 30 వేల ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),డిసెంబర్15,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన గుగులోతు మధు నాయక్ కుటుంబాన్ని సర్పంచ్ గుగులోత్ లక్ష్మి ఉమ్లా నాయక్ ఫతేపూర్ యువసేన సభ్యులు బాపు నాయక్ పరామర్శించారు. యూత్ సభ్యుల ప్రోత్సాహంతో వాట్సాప్ మాధ్యమిక ద్వారా వచ్చిన 30 వేల రూపాయలు బాధిత కుటుంబానికి యూత్ సభ్యులు సర్పంచ్ ఆధ్వర్యంలో మృతుడి భార్యకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వినయ్, రవి, రాజు, మోతిలాల్, నరసింహ, యాకూబ్, జానీ, విజయ్, బాబురావు తిరుపతి,అరవింద్, రఘుపతి, బిక్షపతి, కుమారి, బాలునాయక్ పాల్గొన్నారు.

# ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలి

### నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



వెంకటాపురం నూగూరు, డిసెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్ : ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర్ టీ .ఎస్ హెచ్చరించారు. వెంకటా పురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో నిర్వహించనున్న 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయా మండలాల్లో



నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు జరగాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది చెకస్ట్ ప్రకారం సామాగ్రిని పరిశీలించుకోవాలని, బ్యాలెట్ పేపర్లు, సీలింగ్, డిపాజిట్ ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్కాస్టింగ్, సిగ్నల్ లేని చోట్ల వీడియోగ్రఫీతో మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బంది పంపిణీ కేంద్రాలకు ఉదయం 10 గంటలలోపు చేరుకోవాలని, 17వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు ఖచ్చితంగా కౌంటింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్చైర్ సదుపాయం కల్పించాలని సూచించారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే పరిశీలకుల అనుమతితో ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. ప్రజలు ప్రలోభాలకు లోనుకాకుండా గ్రామాభివృద్ధి కోసం ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం వాజేడు మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బాకీకార్డుపై కాంగ్రెస్ వాళ్ళను నిలదీయాలే

**ప్రజల పక్షాన పోరాటం చేసేది బీఆర్ఎస్ సర్పంచ్లే**

**కేదారి గీత గెలుపుతోనే మహాదేవ్పూర్ అభివృద్ధి సాధ్యం**

**కాంగ్రెస్ను గుడ్డిగా నమ్మితే మోసపోయి గోసపడక తప్పదు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మహాదేవపూర్, డిసెంబర్ 15.మేజర్ న్యూస్ సూర్య: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనేక పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన బాకీ కార్డులపై సర్పంచ్ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ వాళ్ళను నిలదీయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మహాదేవ్పూర్ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కేదారి గీత ఎన్నికల ప్రచారంలోబాగంగా సోమవారం మహదేవ్పూర్ లో ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులకే పట్టం కట్టారని, కొన్ని చోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రెండేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం వృధా చేసిందనిఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేసేది బీఆర్ఎస్ సర్పంచ్లేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాల న్నారు. మహాదేవ్పూర్ గ్రామం అభివృద్ధి కేవలం గీత తోనే సాధ్యమని, సమ్మక్క సారలమ్మ పోరాట స్పూర్తి కల్గిన గీత కి ఈ ప్రాంత అభివృద్ధిపై ఎంతో పట్టుదల ఉందన్నారు. ఆమె సర్పంచ్ అయితే ఎవరితో పని ఉండదని, మహిళలు సర్పంచ్లు అయితే వారి కుటుంబసభ్యులే ఎక్కువగా రాజకీయాలు చేస్తుంటారని, కానీ కేదారి గీత మాత్రం అలా కాదని, ఒక కార్యాచరణతో ముందుకు వచ్చిందని ఆయన వివరించారు. చత్తీస్గడ్ సరిహద్దుల్లోని పలిమెల మండల బిడ్డలు ప్రభుత్వం, డబ్బులు పంపిణీ చేసినా పోరాటం చేసి ప్రజలపక్షాన నిలబడ్డారని, ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడారని ఆయన కొనియాడారు. మరికొన్ని చోట్ల వందల ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా తట్టెడు మట్టి పోయలేదని, అనేక పథకాలు అమలు చేయలేదన్నారు. మనం ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఈనాడు మంత్రిగా ఉండి అనేక పనులు చేయడం ఆయన చేతుల్లో ఉన్నా కనీసం చేయడంలేదన్నారు. సహజ వనరులు ఉన్నా ఈ ప్రాంతానికి ఒక ప్యాక్టరీ తీసుకురావాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించాలనే ఆలోచన చేయడం లేదని ఆయన అన్నారు.ప్రజల ఓట్లతో 40ఏండ్లుగా గెలుస్తున్నా మన ఆకలి, కష్టాల గురించి బాగోగుల గురించి ఆలోచన చేయడం లేదని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఇద్దరు అభ్యర్థులను పెట్టి కొట్లాట పెట్టిస్తున్నాడని ఆరోపించారు. ప్రతిసారి కాంగ్రెసోళ్ల మాటలు గుడ్డిగా నమ్మిపోతున్నామని, మళ్లీ నమ్మి మోసపోయి గోసపడవద్దని, ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే గొప్పగా ఆలోచన చేయాలన్నారు. చైతన్యవంతురాలైన గీత గెలుపుతో మహాదేవ్పూర్కు మంచిరోజులు వస్తాయని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే సత్తా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్గా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, అయినా ఇక్కడ అభివృద్ధి చేశానని అన్నారు. చౌకిదారు చౌరస్తా, బస్టాండ్లను అభివృద్ధి చేశానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మా సారు గెలిస్తే పథకాలు వస్తాయని కాంగ్రెస్ వాళ్ళు చెప్పారని, కానీ మానీఫెస్టో రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఒక్కటి అమలు చేయకుండా నలుబై ఏండ్లు ఇక్కడి ప్రజలను రెండేళ్లుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. మానీపెస్టోలో ప్రకటించిన పథకాలతో ఓ ఆడబిడ్డకు అరువై వేలు, వికలాంగుడికి రూ.48వేలు, ఓ అవ్వకు రూ.48వేలు, విద్యార్థులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు తులం బంగారం బాకీ ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రైతులకు బోనస్ పేరుతో మోసం చేశారని ఇప్పటికి బోనస్ ఇవ్వడం లేదని, కౌలు రైతులు, ఆటోవాళ్లకు రూ.12వేలు ఇయ్యలేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిని మానీఫెస్టో పేరుతో మోసం చేశారని, బాకీ కార్డును నిలదీయాలంటే బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్లుగా గెలిపించుకోవాలన్నారు. చిన్నకాళేశ్వరం కాలువలు వద్దని రైతులు మొరపెట్టుకుంటే ఆనాడు భూములు ఎట్లా తీసుకుంటరని మాట్లాడిన ఎమ్మెల్యే మళ్లీ ఈనాడు ఖచ్చితంగా భూములు తీసుకోవాలంటున్నాడని, కమీషన్ల కోసం ఆనాడు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు మొదలు పెట్టి రోడ్లపైనే పైపులు వదిలేశారని, మళ్లీ కమీషన్ల కోసం చిన్న కాళేశ్వరం మొదలుపెట్టిండ్లని ఆయన ఆరోపించారు. మళ్లీ అధికారం ఇస్తే భూములు గుంజకుని పైపులైన్లు వేస్తారని, అలా జరుగకూడదంటే వీరనారిలా గళం విప్పే గీత ను సర్పంచ్గా గెలిపించుకోవాలని ఉంగరం గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీలో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.





# గాంధీనగర్ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం**

**గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి**

**ఎమ్మెల్యే సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**గ్రామ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్**





గణపురం రూరల్, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: గాంధీనగర్ గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇచ్చి తమపై నమ్మకంతో గెలిపించిన గ్రామస్థులకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ అన్నారు సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆదరించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు తమ గెలుపు అంకితం ఇస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పనిచేస్తానని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.



## నూతన సర్పంచ్ ను కలిసిన జనగామజిల్లా ఆర్యవైశ్య జోన్ చైర్మన్

జఫర్ గడ్, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: జఫర్ ఘడ్ మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా గెలుపొందినకుల్లా మోహన్ రావును ఆర్యవైశ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి అభినందించారు.జనగామ జిల్లా జోన్ చైర్మన్ గందే సోమన్న సేవదల్ జిల్లా కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధానకార్యదర్శి దాంశెట్టి సోమేశ్వర్ జిల్లా యూత్ కార్యదర్శి బజ్జూరి సంతోష్ కుమార్ మండల ఉపాధ్యక్షుడు బజ్జూరి సుధీర్ మాజీ కార్యదర్శి దొడ్డ రమేష్ గారు మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు నూతన సర్పంచ్ ను కలవడం జరిగింది.జఫర్ గడ్ గ్రామానికీ రెండవసారి సర్పంచ్ అయిన మొహన్ రావు ఆధ్వర్యంలో గ్రామం మరింతగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేసారు.గ్రామం అభివృద్ధిలో తమవంతు సహకారం ఉంటుందని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు.

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు

పరకాల, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, ప్రజల విశ్వాసంతో భారీ మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులు, వార్డు సభ్యులు హనుమకొండ భవాని నగర్ లోని క్యాంపు కార్యాలయం నందు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవులి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ప్రజల





సహకారంతో పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని కలిసిన వారిలో పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ మహేందర్ ,వార్డు సభ్యులు , పరకాల మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ దుగ్యాల రాజేశ్వరరావు, గీసుగొండ మండలం ఏలుకుర్తి (హ) గ్రామ సర్పంచ్ జన్ను దివ్యభారతి, వార్డు సభ్యులు , ఊకల్ (హ ) గ్రామ సర్పంచ్ కక్కెర్ల సుభాష్, వార్డ్ సభ్యులు , గంగాదేవి పల్లి గ్రామ సర్పంచ్ కుసం స్వప్న రమేష్, మరియాపురం గ్రామ సర్పంచ్ అర్పిత, తిరుమల్ రెడ్డి, వార్డు సభ్యులు, పరకాల మండలం అలియాబాద్ గ్రామ ఉపసర్పంచ్ అల్లే దీపంజలి, దేవేందర్ , వార్డు వార్డు సభ్యులుసంగెం మండలం బిక్కోజి నాయక్ తండా గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మణ్ నాయక్, రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ పులి రమేష్ , వార్డు మెంబర్లు, గవిచర్ల గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య , వార్డు మెంబర్లు గాంధీనగర్ గ్రామ సర్పంచ్ కోడూరి శ్రీనివాస్ , గుంటూరు పల్లి గ్రామ సర్పంచ్ కందిమల్ల శ్రీకాంత్ , కాపుల కనపర్తి గ్రామ సర్పంచ్ సదిరం చంద్రమౌళి , నర్సానగర్ గ్రామ సర్పంచ్ రొట్టె శ్రీలత , సోమలతండ గ్రామ సర్పంచ్ బానోతు సంధ్య తదితరులు పాల్గొన్నారు





## ధర్మ రావు పేట గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

### ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

### గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి

### ధర్మారావు పేట గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్



గణపురం రూరల్, డిసెంబర్ 15 మేజర్ న్యూస్: సర్పంచ్ గా అవకాశం ఇచ్చి తమపై నమ్మకంతో గెలిపించిన ధర్మ రావు పేట గ్రామస్థులకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పూజారి రాజేం దర్ గౌడ్ అన్నారు సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తమపై నమ్మకంతో ఆదరించి



ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు తమ గెలుపు అంకితం ఇస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పనిచేస్తానని అన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### వెంగ్లాపూర్ గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తాను

### నూతన సర్పంచ్ గడ్డం నాగభూషణం

తాడ్వాయి డిసెంబర్ 15మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని నూతన సర్పంచ్ గడ్డం నాగభూషణం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నన్ను నమ్మి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.



# పోటా... పోటీ...



### అధికార,ప్రతిపక్ష పార్టీల భారీ ర్యాలీలు
### ఇరువర్గాలకు పోటెత్తిన జన ప్రవాహం
### గెలుపు ఎవరిదో?

వెంకటాపురం నూగూరు,డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సోమవారం ప్రచారానికి ఆఖరి రోజు కావడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటా పోటీగా భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడవర్తి నరసింహం మూర్తి మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని ఓడవాడ నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాదావత్ విజయ కుమారి బాల్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించడంతోపాటు, వార్డు సభ్యులను సైతం అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సీతక్క సారథ్యంలో బస్టాండ్ నుండి ఓడగూడెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇరు వర్గాలకు ప్రజలు భారీగా తరలి రావడంతో, ఇరువర్గాలలో గెలుపు ఎవరిదనే ఉత్కంఠ నెలకొంది. కాగా భారీ ర్యాలీల ప్రదర్శనకు వెంకటాపురం మండల సిఐ ముత్యం రమేష్ఆధ్వర్యంలో , ఎస్సై తిరుపతిరావు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.











# మాహ జాతరలో కాలుష్యం,ప్లాస్టిక్ నివారణకు ప్రత్యేక చర్యలు

తాడ్వాయి డిసెంబర్ 15మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుతం వచ్చే నెలలో జరగబోయే మేడారం మహా జాతరలో కాలుష్యం ప్లాస్టిక్ నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతూ పరిసరాల పరిశుభ్రత పచ్చదనం పై అవగాహన కల్పించాలంటూ మనం వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారని దీంతో ఈ ప్రాంతంలో కాలుష్యం,పొగ,జంతు వ్యర్థాలు, మురుగు నీరు తదితర కారణాలతో ఈ ప్రాంతం అపరిశుభ్రతతో ఉంటుందని వివరిస్తూ ర్యాలీ చేపట్టారు.ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రభుత్వం ఇప్పటినుండి పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నియంత్రణ,కాలుష్యం వ్యర్థాల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించాల్సి ఉందని మనం వెల్ఫర్ సొసైటీ వ్యవస్థాపకులు చౌలం శ్రీనివాస్ రావు కోరారు. దీనిపై జిల్లా అధికార యంత్రం స్పందించి ప్లాస్టిక్ కాలుష్యం నియంత్రణకు, పచ్చదనం పెంపొందించుటకు ప్రత్యేక కార్యాచరణతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,మనం వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ సిద్ధబోయిన లక్ష్మణరావు , నూతన సర్పంచ్ పీరిల భారతి వెంకన్న నూతన వార్డు సభ్యులు తదితరున్నారు.



# కాళేశ్వరం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ



కాళేశ్వరం డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం లో సోమవారం భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కాలేశ్వరం పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మూడో విడత సెకండ్ ఆర్డినరీ సర్పంచ్ ఎలక్షన్లు ఉండడంతో కాలేశ్వరంలోని పలు గ్రామాలలోని పోలింగ్ బూత్లను సందర్శించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ , మహదేవ్ పూర్ సిఐ వెంకటేశ్వర్లు కాలేశ్వరం ఎస్సై జీ.తమాశ రెడ్డి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి ఏ సూర్యనారాయణ మహాదేవ్ పూర్ సిఐ వెంకటేశ్వర్లు కాలేశ్వరం ఎస్సై జి తమాషా రెడ్డి , కె భగవత్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# మహాదేవపూర్ అభివృద్దె నాద్యేయం

## ప్రజల సంక్షేమమే నా లక్ష్యం

## గుడాల అరుణా శ్రీనివాస్

మహాదేవపూర్ డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ గ్రామ అభివృద్దే ద్యేయంగా ప్రజల సంక్షేమమే లక్ష్యం గా పనిచేస్తానని మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడాల అరుణా శ్రీనివాస్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు.ఇదివరకు మహాదేవపూర్ జెడ్ పి టి సి గా పనిచేసే ప్రజల మధ్యలో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ పనిచేశానని ప్రజల సంక్షేమం కోసం తాను పాటుపడతానని ఓటర్లకు అభ్యర్థిస్తూ ప్రచారంసాగిస్తున్నారు. గ్రామాన్ని రోల్ మాడల్ గా తీర్చి దిద్దుతానని,ప్రజల సేవకునిలా తాము పని చేస్తామని తన కుటుంబ ప్రజా సమస్యల కోసం ఎల్లప్పుడూ పాట పాడుతూ ప్రజల బాగోగులకు తాను ప్రజల వెంట నడుస్తానని ప్రజలే తన బలమని ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజల వెన్నంటి అండగా ఉంటానని ఆమె అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే తాను మహాదేవపూర్ సర్పంచ్ గా గెలిచి ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆమె ఓటర్లకు తెలిపింది.





# ఇప్పగూడెంలో మళ్ళీ వాయిదా పడ్డ ఉప సర్పంచ్ ఎన్నిక

## నేనంటే నేనంటూ వార్డు సభ్యుల మధ్య కుదరని సయోధ్య

## అందరి సమక్షంలో ఉప సర్పంచ్ ను ఎన్నుకోవాలని ధర్నా

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఈ నెల 11 న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మందపురం రాణి అనిల్ గౌడ్ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందారు.ఆ రోజే ఉపసర్పంచ్ ఎన్నిక జరగాలి కానీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ,సీపీఎం ఒప్పందం ప్రకారం సీపీఎం వార్డు సభ్యులలో ఒకరిని ఉపసర్పంచ్ గా ఎన్నుకోవాలి. వారిలో నేనంటే నేను ఉప సర్పంచుగా ఉంటానని పోటీ పడడంతో ఎన్నిక వాయిదా పడింది.తిరిగి12 న అధికారులు గ్రామ పంచాయతీ కార్యలయంలో సాయంత్రం 5 గంటల వరకు వేచి చూసిన వార్డు సభ్యులు కార్యాలయానికి రాకపోవడంతో ఎన్నిక వాయిదా పడింది.15 సోమవారం వార్డు సభ్యుల మధ్య సయోధ్య కుదరక పోవడం నిర్ణీత సమయానికి వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యలయానికి రాకపోవడంతో తిరిగి వాయిదా వేసినట్లు రిటర్నింగ్ అధికారి కంసాని మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా గ్రామ ప్రజల,మిగిలిన వార్డు సభ్యుల సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నుకోవాలని ధర్నా చేశారు.అందులో ముఖ్యంగా సీపీఎం వార్డు సభ్యులు పొలాసు పద్మాకర్, మంద మహేందర్ లలో ఎవరిని ఎన్నుకున్న తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఒకరి స్వార్థం గురించి ఎన్నిక జరగవద్దని గ్రామ ప్రజలు వార్డు సభ్యులు అన్నారు.సీపీఎం మాజీ ఎంపీటీసీ గండి విజయలక్ష్మి బీఆర్ ఎస్ వి మండలాధ్యక్షుడు బొంకూరి మహేష్,మాజీ ఉపసర్పంచ్ రామగోని ప్రభాకర్,బీఆర్ఎస్ వి మండలాధ్యక్షుడు బొంకూరి మహేష్, సీపీఎం శాఖ కార్యదర్శి దైద కుమార్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు చాగంటి స్వామి,యూత్ సభ్యులు మంద రాకేష్,పొలాసు సురేష్,దైద రమేష్ చాగంటి రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# ఎట్టకేలకు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ సేవలు ప్రారంభం



చిట్యాల, డిసెంబర్ 15 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డెలివరీ కేసులను ఎట్టకేలకు పునః ప్రారంభించారు. గత కొంత కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, పిల్లల వైద్యులు సిబ్బంది లేక పోవడంతో డెలివరీ కేసులు నిలిచిపోయాయి. డెలివరీ కోసం వచ్చే మహిళలను జిల్లా కేంద్రాల్లోని వంద పడకల ఆసుపత్రికి రిఫర్ చేసేవారు. చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉండే సామాజిక ఆరోగ్య కేంద్రంలో గతంలో డెలివరీ కేసులు చేసి అందుబాటులో ఉండేవి. ఇక్కడ పని చేసిన వైద్యులు బదిలీ కావడంతో వారి స్థానంలో ఎవరిని నియమించక పోవడంతో వైద్య సేవలు నిలిచిపోయి. గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులు పడుతుండే వారు. మళ్లీ ఎట్లకేలకు సోమవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కేసులను పునః ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు వైద్య సేవలు ప్రారంభించినట్లు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో మత్తు, పిల్లల వైద్య నిపుణులు, గైనకాలజిస్ట్, డ్యూటీ డాక్టర్స్ అందుబాటులో ఉంటారని సూపరిండెంట్ తెలిపారు. మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన గర్భిణీకి సోమవారం డెలివరీ చేయగా పాపకు జన్మ నిచ్చింది. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ మనోజ్, మత్తు వైద్యుడు శ్రీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బీజేపీదే అధికారం

## మండల పార్టీ అధ్యక్షుడు - కొంగర రవి కుమార్



గీసుగొండ డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవికుమార్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మండలంలో కొన్ని పంచాయతీలలో బీజేపీ అభ్యర్థులు సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేశారని,కొన్ని పంచాయతీలో వార్డులు గెలుచుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు.పరకాల నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతామని తెలిపారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని బీజేపీ రోజు రోజుకు పుంజుకుంటుందని,ఏ ఒక్కరూ నిరాశపడకుండా పార్టీ అబివృద్ధి కోసం పనిచేయాలని అన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే కేంద్ర నిధులతో గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు,వార్డు సభ్యులకు రవి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్స్, జాకెట్స్ పంపిణీ



కేసముద్రం,డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం స్టేషన్,దన్నసరి, సబ్ స్టేషన్ తండా,విలేజ్ కేసముద్రం, అమీనాపురం గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు 85 మందికి ఉచితంగా అందజేసిన స్వెటర్స్,జాకెట్స్ ను సోమవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..నిరుపేద ప్రజలకు సహాయ, సహకారాలు అందించడం తోపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న ట్రస్ట్ చైర్మన్ వేం కృష్ణ భార్గవ రెడ్డి పలువురికి మార్గదర్శకులు అని అన్నారు.ఈ సందర్భంగా వేం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేం కృష్ణ భార్గవ రెడ్డి కి మార్కెట్ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ కమిషనర్ టి.శ్రీనివాస రావు,బండారు దయాకర్, తేరాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, ఎండీ ఆయూబ్ ఖాన్,వేముల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, బానోత్ బాలు నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,కొండా సురేష్,సామ సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్య క్షులు అల్లం గణేష్,కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,యూత్ జిల్లా కార్యదర్శి తోట అఖిల్, భూక్య అరుణ్,పాల ముఖేష్,కాట్రేవుల హరి కృష్ణ, సుధగాని శరత్, తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు



దంతాలపల్లి, డిసెంబర్,15 మేజర్ న్యూస్ (సూర్య ): 1.ఆగాపేట - కొత్త యాకయ్య (కాంగ్రెస్) 2. బీరిశెట్టిగూడెం-జెట్టి మహేశ్వరి - అజాద్ చంద్రశేఖర్ (కాంగ్రెస్) 3. బొడ్లాడ-బొడ్డుపల్లి వెంకన్న (రెబల్ కాంగ్రెస్) 4. దంతాలపల్లి-పొన్నోటి బాలాజీ (కాంగ్రెస్) 5. దాట్ల- కొమ్మినేని మంజుల - రవీందర్ (స్వతంత్ర) 6. దొనకొండ-ఆవుల శ్రావణి - సురేష్(కాంగ్రెస్ ఏకగ్రీవం) 7. గున్నేపల్లి-పొన్నాల ప్రణవి- ఉమేష్ రెడ్డి (బిఆర్ఎస్) 8. కుమ్మరికుంట్ల- కారుపోతుల సాయిదుర్గ - అనిల్ (కాంగ్రెస్ రెబల్) 9.నిదానపురం-పూజారి రేణుక- జనార్దన్ (బిఆర్ఎస్) 10.పెద్దముప్పారం-కందిమల్ల భరత్ బాబు (స్వతంత్ర) 11.రామానుజపురం - అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి (కాంగ్రెస్) 12.లక్ష్మీపురం నల్ల ఆంజనేయులు (బిఆర్ఎస్ ఏకగ్రీవం) 13.రామవరం - దైద సుమలత - వెంకన్న (కాంగ్రెస్) 14.రేపోని- బేతమల్ల జయరాజు (కాంగ్రెస్) 15.వేములపల్లి- గుమ్మడవెల్లి రవి (కాంగ్రెస్) 16.వాల్య తండా- గూగులోతు చంద్రావతి (కాంగ్రెస్) 17.తూర్పుతండా - గూగులోతు పోట్యా(కాంగ్రెస్) 18.దుబ్బతండ - గూగులోతు మంగిలాల్ (కాంగ్రెస్) మండలంలో 16 గ్రామపంచాయతీ లకు ఎన్నికలు జరిగాయి. 2 గ్రామపంచాయతీ (దొనకొండ కాంగ్రెస్,లక్ష్మీపురం బిఆర్ఎస్) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మొత్తం 18 గ్రామపంచాయతీలు..పార్టీల వారిగా కాంగ్రెస్-11 బిఆర్ఎస్-03 స్వతంత్ర/రెబల్ - 4 బిజేపి - 0

# అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ తో భూక్య శోభన్ బాబు భేటీ



ఇనుగుర్తి, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ విక్రాంత్ భూరియాను సోమవారం ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ భూక్య శోభన్‌బాబు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విక్రాంత్ భూరియా మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసీ సముదాయాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారి హక్కుల పరిరక్షణ కోసం క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీని ఆదివాసీ ప్రజల మధ్య మరింత బలోపేతం చేయడం కోసం సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.దీనికి ప్రతిస్పందనగా భూక్య శోభన్‌బాబు మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి మరియు అప్పగించిన ఈ కీలక బాధ్యతకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు. అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ కర్ణాటక రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ భేటీతో అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ కార్యాచరణ మరింత బలోపేతం కావడం ఖాయమని, ఆదివాసీ సముదాయాల హక్కుల పోరాటానికి కొత్త ఊపును అందించనుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే నాగయ్యపల్లి గ్రామం అభివృద్ధి

## - పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం

## - డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి





ఆత్మకూరు డిసెంబరు 15, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాల క్రాంతి ని నాగయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ గా గెలిపించుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గ్రామ ప్రజలకు భరోసానిచ్చారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుండాల క్రాంతి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేసి గ్రామ ప్రజలతో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలలో కేవలం టిఆర్ఎస్ నాయకులు మాత్రమే ప్రభుత్వ పథకాలను మింగారని ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పావుల వడ్డీ రుణాలు అనేక సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇకమీదట కూడా నాగయ్యపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాల క్రాంతిని గెలిపిస్తే పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,వాడవాడన సిసి రోడ్లు,గ్రామంలోనే రేషన్ బియ్యం ఇచ్చే విధంగా ఏర్పాటు, మినరల్ వాటర్ ప్లాంట్, బొడ్డు చింతలపల్లి నుండి నాగయ్యపల్లె వరకు డాంబర్ రోడ్డు,బస్సు గ్రామానికి వచ్చే విధంగా ఏర్పాటు తో పాటు అనేక సంక్షేమ పథకాలను నాగయ్యపల్లి గ్రామానికి తీసుకువచ్చి అన్ని విధాలుగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

# మూగబోయిన మైకులు

## - కొడకండ్ల గ్రామంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతల సందడి
## - మూడో విడత ఎన్నికల ప్రచారం ప్రశాంతం





కొడకండ్ల, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) మూడో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికల చివరి రోజు సోమవారం కొడకండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో పర్యటించిన నాయకులు ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ దృక్పథాన్ని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలను అభివృద్ధి చేయగలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొడకండ్ల గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సాగాలంటే ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. చివరి రోజు కావడంతో ప్రచారంలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. కొడకండ్ల గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా ముగిసింది.

# ఓటమెరుగని నాయకులు

## - మూడు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో 5 సార్లు సర్పంచ్ గా ఎన్నిక



దంతాలపల్లి,డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): రాజకీయ నాయకులకు ఎన్నికల్లో గెలుపోవటములు సహజం.అలాగే రెండు మూడు సార్లు ఒకే వ్యక్తిని తమ ప్రజాప్రతినిధిగా ఎన్నుకొని మరోసారి అవకాశం ఇవ్వకపోవచ్చు కానీ వారు మాత్రం 30 ఏళ్లుగా ఎన్నికల్లో ఓటమి చవి చూడలేదు. అది కూడా ఒకే గ్రామం నుండి సర్పంచిగా ఎన్నికవుతూ వస్తున్నారు. ఈసారి కూడా తమకు ఎదురులేదని నిరూపించారు. దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన కొమ్మినేని మంజుల - రవీందర్ దంపతులు.గత 30 సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నరసింహులపేట మండలంలో దాట్ల గ్రామానికి కొమ్మినేని రవీందర్ రెండు సార్లు సర్పంచ్ గా గెలువగా,మూడవ సారి తన భార్య మంజుల సర్పంచ్ గా ఎన్నికైనారు.కొత్త మండలాలు ఏర్పడిన తరువాత నాలుగవ సారి రవీందర్ సర్పంచ్ గా ఎన్నికైనారు.ఈ నెల 14 న జరిగిన రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో 5 వ సారి తన భార్య కొమ్మినేని మంజుల సర్పంచ్ ఎన్నికలో 260 పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.సోమవారం గ్రామంలోని శివాలయంలో పూజ,చర్చిలో ప్రార్థనలు చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో తాము సత్సం బంధాలు కలిగి ఉన్నామని అన్నారు. ఐదోసారి సర్పంచిగా భారీ మెజారిటీతో ఎన్నుకొని సేవ చేసే అవకాశం ఇచ్చిన దాట్ల ప్రజలకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోడిశెట్టి భాస్కర్, చిత్తలూరి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్,సుధాకర్,యాకయ్య పాల్గొన్నారు.



# కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## - మండలకార్యదర్శి రవి
## - 18వ అఖిలభారతసిఐటియు మహాసభలను విజయవంతం చేయండి



నెల్లికుదురు డిసెంబర్ 15 మేజర్ న్యూస్(సూర్య) కేంద్రంతెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లనురద్దు చేయాలని మండల ఆల్ హమాలీలవర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రవి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోమండల ఆల్ హమాలీలవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోసిఐటియు జెండానుమండల కార్యదర్శి రవి ఎగరవేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శిపెరుమాండ్ల బాబు గౌడ్ మాట్లాడుతూహమాలీలకు కనీస వేతనం 26000 అందివ్వాలనిఅన్నారు.మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దుపరచకుండాకార్మికుల పొట్టలు కొట్టి, కార్పొరేట్ సంస్థలకుదోచి పెట్టాలని చూస్తుందని విమర్శించారు.ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ మహాసభల సందర్భంగా 31న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఇజంపల్లి ఐలేష్, సురేష్,హెచ్ శ్రీను,పూజారి, శ్రీను, ఉప్పలయ్య,వెంకన్న,ఎల్లయ్య పాల్గొన్నారు.

# బోడోనికుంట తండాలో ఉషా దయాకర్ రావు ప్రచారం

## - కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు
## - తట్టెడు మట్టి తీయని రేవంత్, యశస్విని
## - ఎర్రబెల్లి పనులే తండాల్లో కనిపిస్తున్నాయ్ అని ఆవేదన
## - జేలేందర్ నాయక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి





కొడకండ్ల ,డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండలంలోని బోడోనికుంట తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను, వారి పాలనను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సుమారు రెండున్నర సంవత్సరాలు గడిచిపోయినా, రేవంత్ రెడ్డి, యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు తట్టెడు మట్టి కూడా తీయలేదనివిమర్శించారు. తండాలను బంగారం చేస్తాం, ఏదో చేస్తాం అని చెప్పిన నాయకులు లిఏ ఆపదకైనా వచ్చారా అని ప్రశ్నించారు.దొంగ హామీలు, బ్రోకర్ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ఆరోపించారు. ఈ తండాల్లో కనిపిస్తున్న పనులన్నీ కేవలం కేసీఆర్ ఎర్రబెల్లి దయాకర్ రావు చూపించిన పనులు మాత్రమేనని, కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారని, మళ్ళీ రాష్ట్రం పాత తెలంగాణ లాగా పరిస్థితులు తయారయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చివరగా, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లిధరావత్ జేలేందర్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఉషా దయాకర్ రావు గ్రామస్థులను కోరారు. జలందర్ ఒక మంచి వ్యక్తి అనుభవం ఉన్న నాయకుడు అని కొనియాడి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆయనకు ఉందని, కాబట్టి అభివృద్ధిని కోరుకునే వారందరూ బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# రహదారి కోసం జరుగుతున్న పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు

### - పట్టణ కార్యదర్శి సీతారాం నాయక్



మహబూబాబాద్ డిసెంబర్ 15మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా కేంద్రంలోని 17 వ వార్డు పరిధిలోని కేటిఆర్ కాలనీ వాసులకు 281/58, 281/4 సర్వే నెంబర్ నుండి రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ తో జరుగుతున్న పోరాటానికి సిపిఎం పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అన్నారు.సోమవారం కేటీఆర్ కాలనీ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల క్రితం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో 281/2/3 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో ఇళ్ళు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని,గత ప్రభుత్వం గానీ, నేటి ప్రభుత్వం గానీ కాలనీ ప్రజలకు కావలసిన మౌలిక వసతులు ప్రభుత్వం ద్వారా కొంతమేరకు ఏర్పాటు చేశారని అన్నారు.విద్యుత్, ఇంటి నెంబర్లు, పట్టాలు,సిసి రోడ్లు, మిషన్ భగీరథ వాటర్ ప్రభుత్వం ఏర్పాటు చేయగా కాలనీ ప్రజలకు రహదారి లేక చాలా ఇబ్బందులకు పడుతున్నారని,281/58, 281/4 గల ప్రభుత్వ భూమిలో నుండి రహదారి సౌకర్యం కావాలని సంబంధిత ఎమ్మెల్యే ,ఎంపి,మంత్రులకు దరఖాస్తు చేసిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారులు అందరికీ పలుమార్లు దరఖాస్తు చేసుకుంటే ఈ సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమి కబ్జాలో ఉన్న పమ్మి వీరరాఘవా చారి కుమారులు పమ్మి వాసుదేవా చారి తన తమ్ముళ్లు పమ్మి అశోక్, పమ్మి శ్రీధర్ లు ఆక్రమించుకొని ఉన్నారని,వారికి రెవెన్యూ అధికారులు రెండు దఫాలుగా నోటీసులు పంపిన సర్వేకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.జిల్లా పోలీస్, రెవిన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి అట్టి భూమిని సర్వే చేయించి అట్టి ప్రభుత్వం భూమిలో నుండి రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా అదే భూమిలో నుండి దారి తీసుకుంటే పోలీసు వారు కనీసం రెవెన్యూ వారి సలహాలు తీసుకోకుండా మహిళలని చూడకుండా అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసినారని, వాస్తవానికి అట్టి భూమి వారి పేరున పట్టా ఉన్నచో స్వచ్ఛందంగా మేమే దారి మూసివేస్తామని,ఆ భూమి ప్రభుత్వ భూమి అని తేలితే భూమిని రహదారి కోసం ప్రజలకు అప్పగించి ప్రజలపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు.పోలీసు, రెవెన్యూ అధికారులు ఏకపక్షంగా ఆలోచించకుండా ప్రజల సౌకర్యం కొరకు రహదారి కేటాయించి ఆదుకోవాలని లేదంటే దశలవారిగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అని తేలినచో రెవిన్యూ అధికారులు తక్షణం అట్టి భూమిని పేద ప్రజలకు పంచాలని లేదంటే ఏదైనా ప్రభుత్వ కార్యాలయలని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకపోడు సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శ్రీను, సిపిఎం పార్టీ టౌన్ నాయకులు తోట శ్రీనివాస్,కేటిఆర్ కాలనీ వ్యవస్థాపకులు కోంద్ర ఎల్లయ్య మాదిగ,నీరుడు బాలరాజు, దేవి ఉపేందర్,బాబు, సాంబయ్య, సందీప్, బాలకృష్ణ మహిళా నాయకురాళ్ళు సిహెచ్ రాధ,కుక్కల సుధారాణి, జయ,రమా,సంధ్య, పద్మ,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిని ఐక్యంగా ముందుకు తీసుకెళ్తాం

### - నైనాల సర్పంచ్ యాసం సంధ్య రమేష్





నెల్లికుదురు డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) గ్రామ అభివృద్ధిని వార్డు సభ్యులతో గ్రామ పెద్దలతో కలిసి ఐక్యంగా ముందుకు తీసు కెళ్తామని కంటికి రెప్పలా చూసుకుంటానని నైనాల నూతన సర్పంచ్ యాసంసంధ్యరమేష్ అన్నారు. సోమవారం మండలంలోని నైనాలలో మానుకోట టైమ్స్ డిజిటల్ మీడియా ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ఘనంగా సత్కారం చేసి జ్ఞాపికను అందచేశారు. అనంతరం ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తో కలసి ఆమె మాట్లాడుతూ... పాలకవర్గం సమిష్టి సహకారం, ప్రజల భాగ్యస్వామ్యంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ ప్రజా సమస్యల్ని మరింత వెలికి తీసి అభివృద్ధిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎం టి న్యూస్ ఛానల్ అధినేత బొడ్డు అశోక్, కెమెరామెన్ యాకాంతం,ప్రజా వైద్యులు ఖమ్మంపాటి యాకయ్య,వార్డ్ సభ్యులు మంద యాకయ్య,గిరిశెట్టి కరుణ రమేష్,శివార్ల ఎలేంద్ర కొమరయ్య,యాసం వెంకన్న, బొడ్డు విజయ్ కుమార్,ఆకుల వెంకటేష్,ఆకుల జ్యోతి మల్లేష్,నారబోయిన రమ గుట్టయ్య,గ్రామస్తులు ఆవుల సాయిమల్లు, బత్తిని అజయ్,జాగిరి మహేందర్,దర్గయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి





జనగామ టౌన్ డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక జనగామ అవొపా బిల్డింగ్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షులు శ్రీ పజ్జూరి గోపయ్య పట్టణ అధ్యక్షులుశ్రీ అరుగుల శ్రీనివాస్ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ బిజ్జాల నవీన్ కుమార్ ఆర్యవైశ్య నాయకులు శ్రీ బెలిదే శ్రీధర్ గోడిశాల శివరామకృష్ణ. శ్రీ గట్టు శ్రీనివాస్. శ్రీ బచ్చు బాల నారాయణ.శ్రీ కూర కిరణ్ మరియు జనగామ పట్టణ ఆర్యవైశ్య బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

### - కాంగ్రెస్ పార్టీ లో కి నాగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల చేరిక
### - మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది బిఆర్ఎస్ నాయకులు చేరికలు
### - పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాలఘణపురం డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం నాగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి ఎల్లగౌడ్, బోట్ల జనార్ధన్, దండు రమేష్, గోనెలా ఉప్పలయ్య, గొల్లపల్లి సుదర్శన్, గొల్లపల్లి నాగరాజు, దండు బిక్షపతి, మరియు బిఆర్ఎస్ యూత్ నాయకులు అశోక్ ,అనిల్, పిట్టల విజయ్, మధు, పరశురాములు, ఎల్లేష్, మహేందర్,తిరుపతి,మరియు బిఆర్ఎస్ మహిళ నాయకులు గొల్లపల్లి రోజా, గోనెల నరసమ్మ, కడపదాసు ఉప్పలమ్మ, దాదాపు 30 మంది మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్,మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన నాయకులు మాట్లాడుతూ : ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పాలన మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల విశ్వాసంతో పాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధి కార్యక్రమాలను చూసి మేము కాంగ్రెస్‌లో చేరాము. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మా నమ్మకం. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాము,అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొట్ల భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు మిద్దపాక నగేష్,జీడికల్ దేవస్థానం డైరెక్టర్ మొటికే శ్రీశైలం, నాగారం సోషల్ మీడియా ఎర్ర క్రాంతి, యూత్ అధ్యక్షులు దండు జయచంద్ర, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కళ్యాణి ,అంజమ్మ,రమేష్ కరుణాకర్, విజయ, నరేష్, సిద్దులు, సతీష్, పాల్గొన్నారు.



# కార్మికులకు అండ సిఐటియు జెండా

## సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి




మహబూబాబాద్ డిసెంబర్ 15మేజర్ న్యూస్ (సూర్య) కార్మికులకు ఉండగా సిఐటియు పోరాడుతుందని జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి అన్నారు సోమవారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు 18వఅఖిలభారత మహాసభల సందర్భంగా అఖిల భారత పిలుపులో భాగంగా బస్టాండ్ సెంటర్ లో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఆరు జెండాలు ఆవిష్కరణ చేయడం జరిగిందని, సిఐటియు మండల, జిల్లా,రాష్ట్ర మహాసభలను విజయవంతంగా జరుపుకొని సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నం లో ఈనెల 31 వ తారీకు నుండి నాల్గవ తారీకువరకు జరుగుతాయని అన్నారు.ఈ మాహసభలకు దేశ నలుముమూలల నుండి కార్మిక హక్కుల పోరాటా రధసారధులు ప్రతినిధులు, జాతీయ అతిరథ మహారధులు హాజరవుతారనీ అన్నారు.మోడీ ప్రభుత్వం తన మిత్రపక్షాలు అండతో మూడోసారి అధికారంలోకి వచ్చి మోడీ నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్పొరేట్ మిత్రుల ప్రయోజనం కోసం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడులను అమలు చేయడానికి సిద్ధమైందని ,ఈ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న పెద్ద ఎత్తున సుమారు రూ, 25 కోట్ల మంది కార్మిక వర్గం రోడ్డు మీదికి వచ్చి నిరసనలు తెలియజేశారని, అయినా మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు పరచకుండా కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టాలని చూస్తుందని విమర్శించారు.కార్మిక వ్యతిరేక మోడీ విధానాలను ఈ మహసభలో చర్చిచడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న, పాక చందు వెంకటేష్, రాజు, ప్రభాకర్ ,వెంకన్న, చంటి ,మోహన్, వీరేష్, నాగరాజు, నవీన్, మహేందర్, ప్రభాకర్ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల గ్రామంలో ఉద్రిక్త వాతావరణం



దంతాలపల్లి,డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దాట్ల గ్రామంలో సోమవారం ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తన అనుచరులతో కలిసి శివాలయం వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎస్సీ కాలనీ చేరుకుని ఉపసర్పంచ్ ఎంపిక చేసి,గ్రామంలో ఉన్న చర్చిలో ప్రార్థనలు చేసి ఇంటికి చేరుకునే క్రమంలో అటుగా కొంత మంది వేరే వర్గం వారు గ్రామ మధ్యలో నిలిచి ఉండటంతో ఏదైన గొడవ జరుగుతుందేమోనని ఆ విషయాన్ని కొంత మంది స్థానిక ఎస్సైకి సమాచారం అందించారు.అక్కడికి తన సిబ్బందితో చేరుకున్న ఎస్సై పిల్లల రాజు ఇరు వర్గాలకు నచ్చ చెప్పి ఎవరి ఇండ్లలోకి వారిని పంపించారు.

# ఎన్నికల ప్రచారంలో డిసిసి అధ్యక్షులు ఇనగాల

## – కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మీ గ్రామాలను అభివృద్ధి చేస్తాం







ఆత్మకూరు డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి అక్కంపేట నాగయ్య పల్లి నీరుకుళ్ళ తదితర గ్రామాలలో డిసిసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి బూర దేవేంద్ర ,గుండాల క్రాంతి కుమార్ ,ముద్ధం సాంబయ్య సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డు సభ్యులను గెలిపించాలని గ్రామ గ్రామంలో ప్రచారం చేస్తూ ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ చేస్తూ ఓటర్లను ఆకర్షించుకుంటూ తనదైన శైలిలో ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా డిసిసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మీ గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే మీ గ్రామాలను అభివృద్ధి చేస్తాము అన్నారు.

# సర్పంచిని సన్మానించిన ఉపాధ్యాయులు



తరిగొప్పుల డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివారం రోజున వెలుబడిన ఫలితాల్లో జాలబాయి తండా సర్పంచిగా గెలుపొందిన అభ్యర్థి అలుపతినీ జాల్ బాయ్ తండా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారూ ఈ కార్యక్రమంలో జాల్బాయ్ తండా గ్రామ అధ్యక్షులు రవి వార్డ్ మెంబర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ తరిగొప్పుల మండలంలో ముందు వరసలో ఉంచుతారని వారు తెలిపారు.

# లింగాలఘణపురం మండల మైనార్టీ సెల్ ఇన్చార్జిగా వడిచర్ల గ్రామస్తుడు మహమ్మద్ షాబద్దీన్ నియామకం



లింగాలఘణపురం డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం లింగాల ఘణపురం మండల మైనార్టీ సేల్ ఇన్చార్జిగా వడిచర్ల గ్రామస్తుడు మహమ్మద్ షాబద్దీన్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది. అనంతరం షాబద్దీన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ శ్రేణులు నాపై పెట్టుకున్నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నాకు ఈ అవకాశాన్ని కల్పించిన మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, డిక్షనరీలు పంపిణీ







హసన్ పర్తి, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య) హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని ఎంజెపి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 67 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసి అనంతరం విద్యార్థులకు గణిత ఒలంపియాడు పరీక్ష నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి 10 మంది విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ప్రిన్సిపాల్ జి.ప్రపుల్ల దేవి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించి ఈనెల 22 న జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు గణిత ఒలంపియాడ్ టెస్ట్ నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ 2011 నుంచి ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నారని ఈ విద్యా సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే పదివేల మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్నానని, ప్రతి సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు గణిత ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. అనంతరము గణిత ఒలంపియాడ్ పరీక్షలో మంచి ప్రతిభ కనబరచిన కే. శ్రీజ, పి.అన్విక, జ్యోతిక, వి.వైష్ణవి, పి.సంజన శ్రీమేధా, శ్రీదీక్షిత, జి.వైష్ణవి, దుర్గా, హాసిని,ఎం.హర్షిత లను అధ్యాపకులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరులో అభ్యర్థుల పాట్లు

## - ఉంగరం గుర్తుకు ఓటేయాలంటూ బాండ్ పేపర్ లు ఇంటింటికి పంచి మరి వినూత్న ప్రచారం
## - సర్పంచ్ అభ్యర్థి నను మాస కర్ణాకర్





చెన్నారావుపేట డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారునిగా బరిలో నిలిచిన నను మాస కరుణాకర్ వినూత్న ప్రచారానికి తెరలేపారు. గ్రామంలో ఉన్న సమస్యలను తీరుస్తానని బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఇది సాధారణ ప్రజల్లో చర్చకు దారితీస్తోంది, అధిక శాతం ప్రజలు నమ్ముతుంటే, మరికొందరు ప్రచార స్టంట్ గా భావిస్తున్నారు. నిజాయితీ గల నాయకత్వం కోసం ఈ బాండ్ పేపర్ ప్రచారం ఆదర్శం కాగలదని అభ్యర్థి ఆశాభావం వ్యక్తం చేశారు.పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల వినూత్న రీతిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. నర్సంపేట మండలం పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస కరుణాకర్ సర్పంచ్ పదవికి నామినేషన్ వేశాడు. అందరిలా కాకుండా భిన్నమైన రీతిలో ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు. కర్ణాకర్ ప్రజల విశ్వాస గెలుచుకోవడానికి సాధారణ వాగ్దానాలకతీతంగా ఒక ధైర్యమైన భిన్నమైన పంథాను ఎంచుకున్నాడు. ప్రస్తుత ఎన్నికల సాంప్రదాయంలో నోట్ల కట్టలు, మాయ మాటలకు అలవాటైపోయిన ప్రజలకు ఈసారి వేరుగా నడిచే అభ్యర్థి కనబడ్డాడు. ఊరిలో ఉండబడిన సమస్యలను తనను గెలిపిస్తే తీరుస్తానని బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చాడు అంతేకాకుండా మధ్యవర్తితంగా ఒక పెద్ద మనిషితో సంతకం చేయించి. మరి ను గ్రామ ఓటర్లకు ఆ బాండ్ పేపర్ ఇస్తూ ఓట్లు తన రింగు గుర్తుకే ఓటేయాలని అడుగుతున్నాడు కర్ణాకర్. సాధారణంగా రాజకీయ వాగ్దానాలు.. గాలిలో కలిసి పోతుంటాయి. కానీ కర్ణాకర్ వాటిని కాగితంపై కట్టిపడేస్తూ, నైతికంగా ఓటర్లను ఆకర్షిస్తున్నాడు.ఇది కేవలం ప్రచార స్టంట్ మాత్రమేనా లేక నిజంగా భిన్నమైన నాయకత్వమా అని గ్రామ ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. కర్ణాకర్ బాండ్ పేపర్ ప్రచారాన్ని అధికంగా ప్రజలునమ్ముతుంటే, మరికొందరు ఈ చర్యను ఎన్నికల గారడిగా భావిస్తున్నారు. బాండ్ పేపర్ రాసి ఇచ్చి ఇంత ధైర్యంగా ఓట్లు అడగడం మొదటిసారిగా చూశామని గ్రామస్థులు చెబుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ఇలా బాధ్యతగా వాగ్దానం చేయాలని ఓటర్లు బావిస్తున్నారు. ప్రస్తుత రాజకీయాల్లో నేతలు చేసే వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదని, ప్రజల నమ్మకాన్ని చూరగొనేందుకే సమస్యలను తీరుస్తానని బాండ్ పేపర్ రూపంలో రాసిచ్చానని . ఈ బాండ్ పేపర్ ప్రచారంతో గ్రామస్తులు ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశాడు.

# హసన్ పర్తిలో పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు



హసన్ పర్తి, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య)ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణ చేసిన మహనీయుడు పొట్టి శ్రీ రాములని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు.అమరజీవి వర్ధంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో సోమవారం స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్లో అధ్యక్షుడు సంద్రు నాగేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రాజేశ్వర్ రావు ముందుగా పొట్టి శ్రీ రాములు చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీతో కలిసి పని చేశాడని, హరిజనోద్దరణ కార్యక్రమాలంటే ఆయనకు మరి ప్రీతియని, అస్పృశ్యతా నివారణకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాడని అన్నారు.ఈ కార్యక్రమంలో అప్పని శంకర్, నాగమల్ల మాధవ శంకర్, వెలగందుల భీష్మనాధం, అప్పని రమేశ్, అనుగం సతీష్, సంద్రు సదాశివుడు, అల్లెంకి శ్రీను, సంద్రు నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నాటి దివ్యాంగ మిత్రుడి కుటుంబానికి సహాయం

## - మృతుడి భార్యకు అండగా నిలిచిన పదవ తరగతి బాల్య మిత్రులు



కొడకండ్ల, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రం లో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ మరియు ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గుండె నొప్పితో మరణించిన కడగుట్ట తండాకీ చెందిన మాలోతు. శంకర్ కుటుంబానికి అండగా నిలిచారు, సంస్థ అధ్యక్షులు పెదపూడి ప్రసన్నకుమార్, కీర్తిశేషులు. మాలోతు శంకర్ యొక్క కుటుంబ పరిస్థితిని బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ , జడ్.పి ఎస్.ఎస్ పదవ తరగతి 2003 వాట్స్ ఆఫ్ గ్రూప్ లో అలాగే ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాట్స్ ఆఫ్ గ్రూప్ లో పోస్ట్ చేయగా కొన్ని గంటల వ్యవధిలోనే అధ్యక్షులు పెట్టిన మెసేజ్ కీ స్పందించి ఫోన్ ఫే ద్వారా 37,016 రూపాయలు జమ చేయడం జరిగింది...ఆదివారం రోజున బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ప్రతినిదులు కడగుట్ట తండకి వెళ్లి కీర్తి శేషులు మాలోతు శంకర్ కుటుంబాన్ని పరామర్శించి, భార్య కీ దైర్యం చెప్పి 37016 రూపాయలను పోస్టాఫీస్ లో సేవింగ్ అకౌంట్ ఓపెన్ చేసి అమౌంట్ అందులో జమ చేసి బుక్ ని భార్య మాలోతు పార్వతికీ అందించడం జరిగింది అధ్యక్షులు మాట్లాడుతూ శంకర్ 2003 లో కలిసి చదువుకున్నాము, కల్మషం లేని మంచి మనసు అని మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటి ద్వారా ఇప్పటికి 10 లక్షల వ్యయం తో ఎంతో మందికి ఆపరేషన్లు, దశ దిన కార్యక్రమాలు ఆర్థిక సాయం, అనాధ పిల్లలకు, వృద్ధాశ్రమాలకు అండగా నిలిస్తూ ఇప్పటి వరకు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మండలం లో ఆదర్శంగా నిలిస్తుంది అని తెలియజేశారు, సొసైటి ప్రధాన కార్యదర్శి దేశగాని సంధ్యారాని మాట్లాడుతూ 145 మంది సభ్యులుగా ఒక్క తాటి మీదికి వచ్చి సొసైటి ఏర్పాటు చేసుకొని ఈ రోజు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాము అని తెలియజేసింది.ఈ కార్యక్రమం లో కోశాధికారి. గుర్రం రమేష్, ఈసి సభ్యులు రాపోలు వేణు, సభ్యులు మేడుదుల. అశోక్ పోస్ట్, దారావత్. యాకుబ్ నాయక్లుతదితరులు పాల్గొన్నారు...

# మా తండాని అభివృద్ధి చేయండి

## - నూతన సర్పంచ్ గుగులోతు అశోక్
## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్



నెల్లికుదురుడిసెంబర్15మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్నికల పద్యంలో భాగంగా మొదటి విడతలోజరిగినఎన్నికలలో మండలంలోని హనుమాన్ నగర్ (తార సింగ్ బావితండా)లో కాంగ్రెస్ బలపరిచినసర్పంచ్ అభ్యర్థిగుగులోతు అశోక్ గెలుపొందారు.నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ గా గూగులోతూశ్రీలత యాకుబ్( లక్కీ) నుఎన్నుకున్నారు. గెలిచిన సందర్భంగా సోమవారంతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిశాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్చం అందజేసారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మా తండాని అభివృద్ధి చేసే బాధ్యత కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమాన్ నగర్ తండాకి 200 ఇందిరమ్మ ఇండ్లను,గ్రామపంచాయతీ అభివృద్ధిని గూర్చి సంప్రదించడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.వారి వెంటభూక్య బిక్షం,జామ తండా మాజీ సర్పంచ్ గూగులోతుశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# జాతీయ కథా శిక్షణ శిబిరానికి ఎంపికైన విద్యార్థినులు



కొడకండ్ల,డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) డిసెంబర్ 27 నుండి జనవరి 4 తారీకు వరకు గుజరాత్ లోని రాజ్ కోట్ (ప్రాంస్లా) నందు శ్రీ వేదిక్ మిషన్ ట్రస్ట్ వారిచే నిర్వహించబడుతున్న 26 వ జాతీయ కథా శిక్షణ శిబిరానికి కొడకండ్ల గురుకులంలో తొమ్మిదవ తరగతి చదువుచున్న విద్యార్థినులు సిహెచ్. కీర్తన, పి.



మనస్విని ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి కథలు సంస్కృతి సంప్రదాయాలను పంచుకోవడానికి ప్రజలలో జాతీయ స్ఫూర్తిని నింపడానికి నిర్వహించే ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక అవడం చాలా సంతోషకరమని ప్రిన్సిపల్ తెలిపారు.

# కొడకండ్లలో దయాకర్ రావు ప్రచారం

- చివరి రోజు కావడంతో హీటెక్కిన రాజకీయాలు
- కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు
- తట్టెడు మట్టి తీయని రేవంత్, యశస్విని
- ఎర్రబెల్లి పనులే కొడకండ్లలో కనిపిస్తున్నాయ్
- మసురం రాధాలక్ష్మి వెంకటనారాయణను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి





కొడకండ్ల ,డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల,మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను, వారి పాలనను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సుమారు రెండున్నర సంవత్సరాలు గడిచిపోయినా, రేవంత్ రెడ్డి, యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు తట్టెడు మట్టి కూడా తీయలేదనివిమర్శించారు. ఏదో చేస్తాం అని చెప్పిన నాయకులు ఏ ఆపదకైనా వచ్చారా అని ప్రశ్నించారు. దొంగ హామీలు, బ్రోకర్ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ఆరోపించారు. ఈకొడకండ్ల లో కనిపిస్తున్న పనులన్నీ కేవలం కేసీఆర్ ఎర్రబెల్లి దయాకర్ రావు చూపించిన పనులు మాత్రమేనని, కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా దొరకక, రైతుబంధు రాక, రాష్ట్ర ప్రజలు అరిగోసలు పడుతున్నారని, మళ్ళీ రాష్ట్రం పాత తెలంగాణ పరిస్థితులు తయారయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దయాకర్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చేటువంటి చీరలకు రేవంత్ రెడ్డి పైసా వసూలు చేస్తాడు అని ఎద్దేవా చేశారు. అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇక్కడ సంపాదించుకొని మళ్లీ అక్కడికి వెళ్లి అదే సంపాదన కోసం కండువాలు మార్చుకున్నారు అలాంటి వారికి ఓటు వేసి గెలిపిస్తారో మరి నిజాయితీ కలిగినటువంటి వ్యక్తిని గెలిపించుకుంటారో ఆలోచన చేసుకోమని అన్నారు. అభివృద్ధికి బాటలు వేయాలని కొనియాడారు. అదేవిధంగా ఉప్పల్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మీకు విద్య, వైద్యం,స్పోర్ట్స్ తదితర రంగాలు రాణించిన వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. చివరగా, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మసురం రాధాలక్ష్మి వెంకటనారాయణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని దయాకర్ రావు గ్రామస్థులను కోరారు. మసురం రాధాలక్ష్మి వెంకటనారాయణ ఒక మంచి వ్యక్తి అనుభవం ఉన్న నాయకుడు అని కొనియాడి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆయనకు ఉందని, కాబట్టి అభివృద్ధిని కోరుకునే వారందరూ బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# బిజెపి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

## - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి



శాయంపేట, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల అభివృద్ధి చెందాలంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్య మని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సాధన పల్లి, మైలారం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, అభివృద్ధి అవసరాలపై ప్రజలతో చర్చించారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు విద్యుత్, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం పేదలకు అందిస్తున్న సేవలపై ప్రజలకు తెలిపారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం అందిస్తున్న నిధులనే రాష్ట్ర ప్రభుత్వం తామే అందజేస్తున్నట్లు చెప్పుకుంటుందని, ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తున్నారని ఆమె అన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థులకు పూర్తి మద్దతుతో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బలపరిచిన సాధన పల్లి సర్పంచ్ అభ్యర్థి మిట్టపల్లి తిరుపతి, మైలారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దివ్య తిరుపతి,బిజెపి మండల అధ్యక్షులు బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు గడ్డం రమేష్, ఉప్పు రాజు,



కన్నెబోయిన రమేష్, చంద్రమౌళి, నవీన్, రంజిత్, ఎర్ర రాకేష్ రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, దేవేందర్, సదయ్య, పోషాలు, సుమన్, పాల్గొన్నారు.

# వేముల శ్రీనివాస్‌ను సన్మానించిన గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం



ఇనుగుర్తి, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో 4వ వార్డు సభ్యునిగా వేముల శ్రీనివాస్ గౌడ్ గెలవడంతో గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం తరుపున శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్ మాట్లాడుతూ విద్యా వంతుడైన వేముల శ్రీనివాస్ ఎంతో మంది విద్యార్థులకు విద్యా బోధన చేయడంతో పాటు సామాజిక సేవలో ముందుండే వ్యక్తి అని,ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడంతో నిరంతరం సేవ చేయడానికి ముందుంటాడని తెలిపారు. ప్రస్తుతం వేముల శ్రీనివాస్ గౌడ సంఘం కోశాధికారి గా సేవలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూటికంటి మధు, ఉపాధ్యక్షులు గందు అజయ్ సంఘం నాయకులు దుబ్బాక రవి, కూటికంటి కిరణ్, వేముల వీరేష్, గండి సతీష్,గడ్డం సునీల్,కందునూరి రాకేష్,పాల జీవన్ కుమార్, పాల జీవన్ ఆనంద్ పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలి

## - బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తరువాతనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ వాగ్దానాన్ని తుంగలో తొక్కి గ్రామపంచాయతీ ఎన్నికలను బీసీలకు 17% రిజర్వేషన్ తోనే నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. అయినా అనేక జనరల్ స్థానాలలో అగ్రకులాల ఆగడాలను అక్రమాలను బెదిరింపులను ధైర్యంగా ఎదుర్కొని బీసీలు పోటీ చేసి తమ సత్తాచాటడం అభినందనీయమన్నారు.మూడో విడత ఎన్నికలు ముగిసిన తర్వాత జెడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టుగా వార్తలు వస్తున్నాయని, అదే నిజమైతే బీసీలకు తీరని ద్రోహం చేసిన వారుగా చరిత్రలో మిగిలిపోతార న్నారు . ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు అన్ని రాజకీయ పార్టీల మరియు బీసీ సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లి ఒత్తిడి తేవలన్నారు. రాష్ట్రంలోని బిజెపి కేంద్ర మంత్రులు,ఎంపీలు ప్రధానమంత్రితో చర్చించి ఒప్పించాలన్నారు. బీసీనని చెప్పుకునే ప్రధానమంత్రి మోడీ పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించి రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో బీసీల ఆగ్రహానికి కేంద్ర ,రాష్ట్ర పాలకులు, బీసీ వ్యతిరేక పార్టీలు గురికాక తప్పదని వెంకట్రాములు హెచ్చరించారు.

# 20,21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

### - ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి



హనుమకొండ టౌన్, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య, ఈ నెల 20,21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంఘం గోల్డెన్ జూబ్లీ వేడుకలు హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోవీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్1976న హన్మకొండ టౌన్ హాల్ లో అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ సమర్ జిత్ రే చేతుల మీదుగా ఆరంభించబడిందని, ఫౌండర్ అధ్యక్షులుగా పరమేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా జయప్రకాశ్, కోశాధికారిగా ఆరోగ్యం నియమితులయ్యారని తెలిపారు. అప్పటి ఫోటోగ్రఫీ ముడిసరుకులు కొరత ఉన్నప్పుడు హిందుస్తాన్ ఫోటో ఫీల్మ్ డిపో నుండి రేషన్ పద్దతిలో ఫోటోగ్రాఫర్లకు పేపర్, రీల్స్, కెమికల్స్ ఇప్పించబడిందని,అప్పటి కార్మికశాఖ మంత్రి బి. వెంటస్వామిని ఆహ్వానించి జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆనాటి నుండి వరంగల్ వచ్చిన ప్రతి కలెక్టర్ కు తమ నమస్యలు కమ్యూనిటీ హాల్ గురించి జోహరి, ఏపీవిఎస్ శర్మ, సంకజద్వేవేది, బి వెంకటేశం, రాజేంద్రానింజే, ప్రభాకర్ రెడ్డి, రాంగోపాల్ లకు, అలాగే స్థానిక శాసన సభ్యులకు, మంత్రులకు సమస్యలు వివరించామన్నారు. 2002 లో తాము కార్యవర్గంగా వచ్చి సామాజిక కార్యక్రమాలు అయిన బ్లడ్ డొనేషన్, ఐ చెకప్, హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు తమ సంఘంలో 1900 మంది శాశ్వత సభ్యులు ఉన్నారని, చేరిన ఏ సభ్యుడు అయినా మృతి చెందితే తక్షణమే రూ. 60,000లు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర సంఘం ఏర్పాటుచేసిన కుటుంబ భరోసా స్కీమ్ లో రాష్ట్ర వ్యాపితంగా ఉన్న 33 జిల్లాల నుండి 18000 మందిని చేర్పించినామని,ఏ సభ్యుడైనా మృతి చెందితే 1,70,000 రూపాయలు అందిస్తుందన్నారు. ఈ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా మహిళలకు షటిల్, క్యారం, మూజికల్ చైర్, మగ వారికి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసామని, ఆల్ ఇండియా ఫోటో కాంటెస్ట్ పెట్టామని, మన జిల్లాలోని సభ్యులకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంపిటిషన్ పెట్టామని తెలిపారు. ఈనెల 20,21వ తేది లలో కాళోజీ కళాక్షేత్రం హన్మకొండ లో జరుగు గోల్డెన్ జూబ్లీ వేడుకలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటిలను,రాష్ట్ర కమిటి, సౌత్ ఇండియా కమిటి లకు ఆహ్వానం పంపామని, ఉమ్మడి వరంగల్ జిల్లా లోని శాశ్వత సభ్యులు అందరు పాల్గోని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెరుమాండ్ల దయాకర్, కోశాధికారి వెన్నం సత్యనారాయణ, వాసుదేవ రావు, సూరిబాబు, రమేష్, దిలీప్, సర్వేశ్వర్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుధాకర్‌కు ఘన సన్మానం



హనుమకొండ టౌన్, డిసెంబర్ 15 ,మేజర్ న్యూస్ సూర్య, లాపరోస్కోపిక్ సర్జరీలో అత్యుత్తమ సేవలు అందిస్తూనే రోగుల సంరక్షణకు అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ అప్పాల సుధాకర్ ను తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ( టీఎస్-ఏఎస్ఐ) కార్యనిర్వహణ కమిటీ సమావేశం ఘనంగా సన్మానించింది. హైదరాబాద్ లక్డీకాపూల్ లోని వెంకటేశ్వర హోటల్ లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ( టీఎస్-ఏఎస్ఐ) కార్యనిర్వహణ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా హన్మకొండ లోని వాసవి నర్సింగ్ హోమ్ సీఎండీ,ఎంఎస్ జనరల్ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అప్పాల సుధాకర్ కు ప్రతిష్టాత్మకమైన గుర్తింపు లభించింది. ఈ మేరకు డాక్టర్ అప్పాల సుధాకర్ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సన్మానించారు.డాక్టర్ అప్పాల సుధాకర్ ఉత్తమ సేవలకు గుర్తింపుగా టీఎస్-ఏఎస్ఐ సన్మానం చేయడం పట్ల పలువురు డాక్టర్లు హర్షం వ్యక్తం చేసారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే మా లక్ష్యం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 15 మేజర్ న్యూస్ : రాబోయే వేసవికాలంలో వినియోగదారులకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో, జనగామ టౌన్ పరిధిలో విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాన్ని లో భాగంగా, వినియోగదారుల అవసరాలను ముందుగానే అంచనా వేసి లోడ్ సామర్థ్యాన్ని పెంచుతూ, ఉన్న 7ఐ100 కేవీఏ డీటీఆర్‌ల స్థానంలో ఆధునిక సామర్థ్యంతో కూడిన 7ఐ160 కేవీఏ డీటీఆర్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అభివృద్ధి పనులు క్రింది ప్రాంతాలలో అమలు చేయబడ్డాయి: ఎస్ఎస్-3 ( వీవర్స్ కాలనీ), ఎస్-ఎస్-13 (నెహ్రూ పార్క్), ఎస్ఎస్-1 (గిర్నిగడ్డ), ఎస్ఎస్-34 (గీతానగర్) స్స్-149 (సెయింట్ మేరీస్ స్కూల్ రోడ్), స్స్ -378 (సాన్ మారియా గేట్, జ్యోతి నగర్), స్స్ -337 (ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం, సూర్యాపేట రోడ్) ఈ అప్‌గ్రేడేషన్ వల్ల వేసవిలో లోడ్ సమస్యలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు తగ్గి, వినియోగదారులకు మెరుగైన, భద్రమైన మరియు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందనుంది. ప్రజల సౌకర్యం, సంతృప్తే ప్రధాన లక్ష్యంగా విద్యుత్ శాఖ నిరంతరం సేవలందిస్తూ ముందుకు సాగుతున్నదని తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డిఇ లక్ష్మీ నారాయణ రెడ్డి , ఏడిఈ వేణుగోపాల్ , టౌన్-1 ఏఈ సౌమ్య , టౌన్-2 ఏఈ చంద్ర మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదు

### - కాంగ్రెస్ మోసాలే వారిని పతనం చేస్తాయి
### - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): అధికారంలో ఉన్నామని విర్రవీగుతున్న కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని, వారి మోసాలే ఆ పార్టీని పతనం చేస్తాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్,వార్డు సభ్యుల గెలిపించాలని కోరారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకుల ఆ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయకుంటే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆపేస్తామని ప్రజలను బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు.ఓట్లకోసం,ఓటమి భయంతోనే ఇంత నీచమైన చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు.గత పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు ఇలాంటి సంఘటనలకు తావులేదన్నారు.అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పల్లెలను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పల్లెలు ఎలా ఉన్నాయో తేడా గమనించాలన్నారు.కనీసం గ్రామాలలో చెత్త తీసిన వారు లేరన్నారు.గ్రామ పంచాయతీ ట్రాక్టర్లో డీజిల్ పోసే దిక్కులేదనారు.నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఉండలేని స్థితిలో ఉన్నారు.మళ్ళీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ కి బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

